teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 184 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 30 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## నాకు ఏఐసీసీతో గ్యాప్ లేదు : సీఎం రేవంత్ రెడ్డి

కేబినెట్ విస్తరణ పై సీఎం రేవంత్ కీలక ప్రకటన

మహారాష్ట్ర ఎన్నికల తర్వాతే కేబినెట్ విస్తరణ



హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): కేబినెట్ విస్తరణ పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల తర్వాతే రాష్ట్రంలో కేబినెట్ విస్తరణ ఉంటుందని స్పష్టం చేశారు. నాకు ఏఐసీసీతో

మిగతా 2 లో



## పలు రాష్ట్రాల్లో దీపావళికి టపాసులు నిషేధం

పర్యావరణ కాలుష్య సమస్య దృశ్యా నిర్ణయం

హైదరాబాద్‌లోనూ నిషేధాజ్ఞలు

**దీపావళి రోజు టపాసులు కాలుస్తూ ఎంజాయ్ చేయాలనుకుంటున్నారా..! అయితే, మీకో బ్యాడ్‌న్యూస్. గాలి కాలుష్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పలు రాష్ట్రాలు దీపావళికి టపాసులు కాల్చడాన్ని పూర్తిగా నిషేధించాయి.**



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్) : పర్యావరణ సమస్యలను కారణాలుగా చూపుతూ ఢిల్లీ, పంజాబ్, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలు బాణసంచా కాల్చడంపై కఠిన నిబంధనలు తీసుకొచ్చాయి. ఈ నిషేధం కొన్ని రాష్ట్రాలలో పరిమిత స్థాయిలో ఉండగా.. మరికొన్ని రాష్ట్రాలలో పూర్తిగా ఉంది.

**ఢిల్లీలో పూర్తి నిషేధం**

చలికాలం వచ్చిందంటే, ఢిల్లీలో గాలి నాణ్యత బాగా క్షీణిస్తుంది. పది మీటర్ల

మిగతా 2 లో

## ఎవరు అడ్డుపడ్డా మూసీ పునరుజ్జీవం ఆగదు

మొదటి ఫేస్ కింద 21 కి.మీ అభివృద్ధి చేస్తాం

దావత్లో క్యాసినో కాయిన్స్.. విదేశీ మద్యం

చిట్ చాట్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**ఎవరు ఎంత అడ్డుపడ్డా మూసీ పునరుజ్జీవం ఆగదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. మొదటి ఫేస్ కింద 21 కిలోమీటర్ల వరకు అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మూసీ వెంట అంతర్జాతీయ యూనివర్సిటీని గాంధీ ఐడియాలజీ, నేచర్ క్యూర్, రిక్రియేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు.**

హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): గండిపేట, హిమాయత్ సాగర్ ల నుంచి బాపుఘాట్ వరకు మొదటి ఫేస్ పనులు చేపడుతామని అన్నారు. నెల రోజుల్లో డిజైన్లు పూర్తవుతాయని క్లారిటీ ఇచ్చారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామన్నారు. దీనికి సంబంధించిన ట్రంక్ లైన్ కోసం వచ్చే నెల మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని వివరించారు. బాపూఘాట్ వద్ద ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయ-ంబోతున్నామని అన్నారు. బాపు ఘాట్ వద్ద బ్రిడ్జి

మిగతా 2 లో



## ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం

మిగతా 2 లో



## మెడికల్ డివైజ్ పార్క్‌లో హార్ట్ స్టంట్లు పరిశ్రమ

వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

సంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్ మెడికల్ డివైజ్ పార్క్ లో హార్ట్ స్టంట్లు తయారు చేసే పరిశ్రమను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో

మిగతా 2 లో

## ప్రభుత్వ అండతో అక్రమ కేసులా..?

పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నాం

లిమిట్ దాటి వ్యవహరిస్తున్న పోలీసులు : హరీష్ రావు



వనపర్తి జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ అండతో అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులు లిమిట్ దాటి వ్యవహరిస్తున్నారు. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతు న్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మాపై అక్రమ కేసులు పెడితే భయపడేది లేదన్నారు. వనపర్తిలో రైతు ప్రజా నిరసన సదస్సుకు

మిగతా 2 లో



## ఇందిరా డెయిరీ లోగో ఆవిష్కరణ

మహిళల ఆర్థికం బలోపేతానికే ఇందిరా డెయిరీ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా డెయిరీని రూపొందించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో ఇందిరా డెయిరీ లోగో ఆవిష్కరణ సందర్భంగా మహిళలను ఉ ద్దేశించి ఉపముఖ్యమంత్రి మాట్లాడారు. మహిళా డెయిరీలో పాల విక్రయాలు, వెన్న పాల ఉత్పత్తి ద్వారా స్వయం

మిగతా 2 లో



## పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్ బడ్జెట్ రూ.182.48 కోట్లు

విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళనల వేళ పోలీసులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్ల

మిగతా 2 లో

## సంబరాలకు పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు




**రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేయాలనుకున్న 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రజల తరఫున మంగళవారం, బుధవారం సంబరాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.**

హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని మన బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేయడంతో, ప్రధాన

మిగతా 2 లో

## 328 కేంద్రాల్లో కేంద్రం పత్తి కొనుగోలుకు కృషి చేయాలి

సెంట్రల్ మినిస్టర్లకు రాష్ట్ర మంత్రి పొన్నం సూచనలు



.. వివరాలు 2లో



## అలర్ట్ అయిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

110 తయారీ కేంద్రాలపై అధికారుల ఆకస్మిక తనిఖీలు

69 మోమోస్ తయారీ కేంద్రాల్లో శాంపిల్స్ సేకరణ

హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో మోమోస్ తిని మహిళ మృతి చెందగా.. పలువురు తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనతో

మిగతా 2 లో

## రికార్డులను బద్దలు కొట్టేందుకు సిద్ధమైన అయోధ్య

28 లక్షల దీపాలతో ప్రకాశించేలా రామ మందిరంలో ఏర్పాట్లు



.. వివరాలు 2లో




## బెటాలియన్స్ ఆందోళనల అదుపుకు జీతాలు కట్

హైదరాబాద్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): తమ డిమాండ్లను పరిష్కరించాలని టీజీఎస్పీ కానిస్టేబుళ్లు ఇటీవల ఆందోళనలు చేసిన నేపథ్యంలో సస్పెండైన, తొలగించిన, ఆందోళనలో పాల్గొన్నవారికి వచ్చే నెల నుంచి వేతనాలు నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 39 మందిని సస్పెండ్ చేసినా, 10 మందిని సర్వీసు నుంచి తొలగించినా, 21 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చినా.. వారిలో ఏమాత్రం భయం లేకపోవడంతో తమ దారికి తెచ్చుకునేందుకు ఇలా వేతనాలు ఇవ్వబోమని పోలీసు ఉన్నతాధికారులతో తేల్చి చెప్పినట్టు సమాచారం. ఈ మేరకు ఆయా బెటాలియన్లలో ఆందోళనలు చేస్తున్న వారికి కమాండెంట్ల ద్వారా ఉన్నతాధికారులు సమాచారం ఇచ్చారు.

# పలు రాష్ట్రాల్లో దీపావళికి టపాసులు నిషేధం

**మొదటి పేజీ తరువాయి**
దూరంలో ఉన్న మనిషి సైతం కంటికి కనిపించరు. ఆ స్థాయిలో పొగ కమ్మేస్తుంది. ఇలాంటి పరిస్థితులలో దీపావళి పేరుతో బాణాసంచా కాలిస్తే, వాయు కాలుష్యం మరింత విజృంభిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ ప్రభుత్వం టపాసుల వినియోగంపై పూర్తి నిషేధం విధించింది. కాకపోతే, ఢిల్లీ- ఎన్సీఆర్ పరిధిలో అక్టోబరు 31న అంటే దీపావళి నాడు సాయంత్రం 8 నుంచి 10 గంటల మధ్య గ్రీన్ టపాసులు కాల్చుకునేందుకు అనుమతినిచ్చింది.

**బీహార్‌లో ఏవీ కాల్చకూడదు**
పర్యావరణ పరిరక్షణకు బీహార్ ప్రభుత్వం కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. బీహార్‌లోని పాట్నా, గయా, ముజఫర్‌పూర్, హాజీపూర్ వంటి ప్రధాన నగరాల్లో గ్రీన్ క్రాకర్స్ సహా అన్ని రకాల టపాసులను పూర్తిగా నిషేధించారు.

**మహారాష్ట్ర, కర్ణాటకలో గ్రీన్ క్రాకర్స్‌కు అనుమతి**
మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలు బాణాసంచాపై పూర్తి నిషేధం విధించాయి. అయితే, సాంప్రదాయ వాటి కంటే 30 శాతం తక్కువ కాలుష్య ఉద్గారాలను విడుదల చేసే గ్రీన్ క్రాకర్స్ కాల్చుకోవడానికి అనుమతినిచ్చాయి.

**హైదరాబాద్‌లోనూ నిషేధాజ్ఞలు**
ఇదిలావుంటే, భారీ శబ్దం వచ్చే టపాసులు కాల్చడంపై హైదరాబాద్ నగర పోలీసులు నిషేధం విధించారు.



దీపావళి రోజున బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై అధిక ధ్వనిని పుట్టించే క్రాకర్లను కాల్చడాన్ని నిషేధిస్తూ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. నగర వాసులు రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకే బాణసంచా కాల్చడానికి అనుమతించారు. అదే సమయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన డెసిబెల్ నిబంధనలు అతిక్రమించరాదని హెచ్చరించారు. ఆదేశాలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కాగా.. దీపావళి పండుగ అంటే దీపాలు వెలిగించండి.. బాణాసంచా వెలిగించి పర్యావరణాన్ని కలుషితం చేయొద్దు అంటున్నారు. అయితే టపాసులు కాల్చడం నిషేధించడాన్ని చాలా మంది హిందూమతంపై దాడిగా భావించారు. టపాసులు వెలిగించడం హిందూ సంప్రదాయంలో భాగం అన్నారు. కానీ మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా బాణాసంచా నిషేధించడం మంచిదే అంటున్నారు పర్యావరణ వేత్తలు, ఆరోగ్య నిపుణులు. వ్యవసాయ ప్రధానం దేశం అయిన భారత్ లో ఆహార పంటలన్నీ శీతాకాలంలో వృద్ధి చెందుతాయి. ఈ సమయంలో కీటకాలు పంటలపై దాడి చేస్తాయి. అవే గ్రామాల్లోకి చొచ్చుకుని వచ్చి పలు రోగాలకు కారణం అవుతాయి. అలాంటి క్రిమికీటకాలను సంహరించేందుకు గంధకం వినియోగించేవారు. గాలిలో వ్యాపించిన గంధకం పొగ కీటకాలను సంహరిస్తుంది. రసాయనాలు నిండిన పొగకు దోమలు, పురుగులు నశించేవి. పండుగలో భాగంగా ఊరంతా కలసి టపాసులు కాల్చడం ద్వారా క్రిమికీటకాలను సంహరించేవారు. కానీ ప్రస్తుతం వాయుకాలుష్యంలో చిక్కుకున్న మహానగరాల్లో టపాసుల మోత మోగితే ఆనందం మాట దేవుడెరుగు అనారోగ్యం ఖాయం అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

## రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాపులపై ఆకస్మిక దాడులు

### నిబంధనలు విరుద్ధంగా షాప్స్ నిర్వహిస్తున్నట్లు గుర్తింపు

### గైడ్ లైన్స్ పాటించని 15 షాప్స్‌కు షోకాజ్ నోటీసులు

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, కరీంనగర్‌లోని పలు మెడికల్ షాప్‌ల్లో మంగళవారం సోదాలు చేశారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించకుండా మెడికల్ షాప్స్ నిర్వహణ సాగుతున్నట్లు అధికారులు గుర్తించారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే పలువురు మెడికల్ షాప్ నిర్వాహకులు మందులు అమ్ముతున్నట్లు షాపులోని మెడిసిన్‌కి సంబంధించి డేటా మెయింటైన్ చేయట్లేదని డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. ఈ మేరకు గైడ్ లైన్స్ పాటించని కారణంగా 15 మెడికల్ షాప్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కచ్చితంగా వైద్యారోగ్య శాఖ రూల్స్ ఫాలో కావాలని ఈ సందర్భంగా మెడికల్ షాపు నిర్వాహకులను డ్రగ్ అధికారులు ఆదేశించారు.

## ఎవరు అడ్డుపడ్డా మూసీ పునరుజ్జీవం ఆగదు

**మొదటి పేజీ తరువాయి**
కం బ్యారేజీని నిర్మించనున్నట్టు తెలిపారు. అక్కడ అభివృద్ధి కోసం ఆర్మీ ల్యాండ్ అడిగామని అన్నారు. 15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. మూసీని ఎకో ఫ్రెండీ, వెజిటేరియన్ కాన్సెప్ట్ తో అభివృద్ధి చేయనున్నామని తెలిపారు.

**మనకు చిచ్చుబుడ్లు.. వాళ్లకు సారాబుడ్లు**
దీపావళి పండుగ అంటే మనకు చిచ్చుబుడ్లు.. వాళ్లకు మాత్రం సారాబుడ్లు.. దీపావళి దావత్ వాళ్లు అలా చేస్తారని మాకు తెల్వదు. రాజ్ పాకాల ఏం చేయకపోతే ఎందుకు పారిపోయిండు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగిండు. దావత్ చేస్తే క్యాసినో కాయిన్స్.. విదేశీ మద్యం ఎందుకు దొరికినయ్.. అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

## మెడికల్ డివైజ్ పార్క్‌లో హార్ట్ స్టంట్లు పరిశ్రమ

**మొదటి పేజీ తరువాయి**
ప్రధాని నరేంద్ర మోడీ పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో హార్ట్ స్టంట్ల తయారీ పరిశ్రమ ను ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, హార్ట్ స్టంట్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. మెడికల్ డివైజ్ పార్కుకు మరిన్ని పరిశ్రమలు రావాలని, మెడికల్ డివైజ్ ఎక్విప్ మెంట్ లో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు.

**పెద్దలకు రూ. 5 లక్షల ఆరోగ్య బీమా షురూ**
దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పై బడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య పరికరాలు, బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి చేసే కంపెనీలకు సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకం(పీఎల్ఐ)ను అమలు చేస్తోంది. ఈ స్కీం కింద ఐదు ప్రాజెక్టులకు ప్రధాని మోడీ పచ్చజెండా ఊపారు. దేశంలోని గర్భిణులు, 16 ఏళ్లలోపు బాలలకు 12 వ్యాక్సిన్లను అందించే సమాచారాన్ని ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేసే ప్రత్యేక యూ-విన్ పోర్టల్‌ను మోడీ ప్రారంభించారు.

## పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్ బడ్జెట్ రూ.182.48 కోట్లు

**మొదటి పేజీ తరువాయి**
విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఆర్థిక శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, పోలింగ్ సిబ్బందికి సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్ల మొత్తాన్ని మంజూరు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. సీఎం, డిప్యూటీ నిర్ణయానికి అనుగుణంగా పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను ప్రభుత్వం భారీ స్థాయిలో విడుదల చేసింది. ఎంతోకాలంగా పోలీస్ సిబ్బంది ఎదురుచూస్తున్న సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయడంపై పోలీస్ అధికార సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. మరోవైపు మిగిలిన బకాయిలను దశలవారీగా త్వరితగతిన మంజూరు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## ఇందిరా డెయిరీ లోగో ఆవిష్కరణ

**మొదటి పేజీ తరువాయి**
సమృద్ధి జరుగుతుందన్నారు. మహిళా డెయిరీపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మహిళలకు రుణాల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. మహిళల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. మహిళా డెయిరీపై బీఆర్ఎస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. డెయిరీ పట్ల వ్యవహరించిన వైఖరి సరైనది కాదన్నారు. మహిళా డెయిరీలో 61 వేల మంది సభ్యులతో 40 లక్షల డిపాజిట్స్ ఉన్నాయన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళ డెయిరీపై దృష్టి సారించామన్నారు. మధిర నియోజకవర్గంలో రెండున్నర లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఏడాదిలో మహిళల ఆదాయం నెలకి 24 కోట్లు రూపాయలు పాల మీదనే సంపాదించవచ్చన్నారు. పాల ఉత్పత్తులన్నింటిని కలిపితే 500 కోట్లు సంపాదించవచ్చని పేర్కొన్నారు. ఇందిరా డెయిరీ ద్వారా దేశం మొత్తం మధిర వైపే చూడాలన్నారు. నియోజకవర్గంలో మూడు ఆనకట్టలు కట్టామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## అలర్ట్ అయిన "ఫుడ్ సేఫ్టీ" అధికారులు



**మొదటి పేజీ తరువాయి**
ఫుడ్ సేఫ్టీ అధికారులు అలర్ట్ అయ్యారు. మంగళవారం (అక్టోబర్ 29) హైదరాబాద్‌లోని మోమోస్ తయారీ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న 110 మోమోస్ తయారీ కేంద్రాల్లో రైడ్స్ నిర్వహించారు. 69 మోమోస్ తయారీ కేంద్రాల్లో అధికారులు శాంపిల్స్ సేకరించారు. అన్ హైజినిక్‌గా మోమోస్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించి మోమోస్ తయారు చేస్తున్న కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## 328 కేంద్రాల్లో "కేంద్రం" పత్తి కొనుగోలుకు కృషి చేయాలి

సిద్ధిపేట జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో 328 కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు చేసే విధంగా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి, దాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులను తరుగు, తేమ పేరిట ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సీజన్ నుంచి సన్న వడ్లకు రూ. 500 బోనస్‌ను ప్రభుత్వం ఇస్తుందన్నారు. తూకం పేరిట రైతులను మోసం చేసే వ్యాపారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. డిసెంబర్‌నెలాలోపు రూ. 2 లక్షల రుణమాఫీ అర్హులైన రైతులు అందిస్తామన్నారు. రూ 2లక్షలు పైన ఉన్న రైతుల కోసం కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా రైతులు ఇబ్బంది లేకుండా పత్తి, ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆయిల్ పామ్ తోటల పెంపకం పై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. ఆయిల్‌పామ్‌సాగుతో అధిక లాభాలు వస్తాయన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతరపంటలను సైతం సాగు చేసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని అన్నారు. రైతుల కోసం సాంకేతిక పరమైన పనిముట్ల అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## రికార్డులను బద్దలు కొట్టేందుకు సిద్ధమైన అయోధ్య



న్యూ ఢిల్లీ అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): ప్రపంచంలోని ఏ నదిలోనైనా ఘాట్‌లపై దీపాలను వెలిగించడం కోసం గతంలోని అన్ని రికార్డులను బద్దలు కొట్టే గొప్ప దీపోత్సవ్‌కు సాక్ష్యాధారంగా శ్రీరాముడి నగరం అయోధ్య సిద్ధమైంది. మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఈ దీపావళి చారిత్రాత్మకమని, అయోధ్యలోని శ్రీరాముని ఆలయం వేలాది దీపాలతో వెలిగిపోతుందని, అపూర్వమైన వేడుకలను నిర్వహిస్తుందని నొక్కిచెప్పారు. ఇదిలా ఉండగా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మంగళవారం పౌరులందరూ ఈ సందర్భంగా జరుపుకోవాలని మరియు నేడు తమ ఇళ్లలో దీపాలు వెలిగించాలని కోరారు. మరోవైపు, ఈరోజు అయోధ్యలో ఘనంగా దీపోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రపంచ రికార్డు సృష్టించేందుకు పవిత్ర సరయు ఘాట్‌ల వద్ద 28 లక్షల దీపాలను ఏర్పాటు చేశారు. ఈరోజు సాయంత్రం జరిగే ప్రధాన కార్యక్రమం కోసం నగరమంతా శుభ్రం చేసి అలంకరిస్తున్నారు. అయోధ్య వ్యాప్తంగా 35 లక్షలకు పైగా దీపాలు వెలిగించే అవకాశం ఉంది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఘాట్‌లపై ఐదు కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. పారిశుధ్య వాహనాల ద్వారా ఘాట్‌లను నిరంతరం శుభ్రం చేస్తున్నారు. అవధ్ యూనివర్శిటీకి చెందిన వాలంటీర్లు 16 x 16 విస్తీర్ణంలో ఒక్కో బ్లాక్‌లో 256 దీపాలను అలంకరించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టీమ్‌కు చెందిన కన్సల్టెంట్ మరియు యూనివర్శిటీకి చెందిన కౌంటింగ్ కమిటీ సభ్యుల నేతృత్వంలోని 30 మంది బృందం ఇప్పటికే 55 ఘాట్‌లపై అలంకరించిన దీపాలను లెక్కించారు. నేడు రామ్‌పాత్‌లో జరిగే శోభా యాత్రను రిహార్సల్ చేసి సన్నాహాలు కూడా పూర్తి చేశారు. శోభా యాత్రలో రామాయణంలోని ఏడు అధ్యాయాలపై ఆధారపడిన 18 టేబులాలు ఉన్నాయి, ఇది రాముడి జీవిత కాలాన్ని వర్ణిస్తుంది. సాంస్కృతిక ప్రదర్శనలు చేసేందుకు దేశ, విదేశాల నుంచి కళాకారులు తరలివచ్చారు. నేటి దీపోత్సవ వేడుకలో భాగంగా 1,100 మందికి పైగా అర్చకులు ఘనంగా సరయు హారతి నిర్వహించగా, సోమవారం లేజర్ షో యొక్క రిహార్సల్ కూడా నిర్వహించబడింది.

## ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి



**మొదటి పేజీ తరువాయి**
జిల్లా మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ, ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

## సంబరాలకు పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

**మొదటి పేజీ తరువాయి**
ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని ఈఆర్సీ ని ఒప్పించగలిగామని కేటీఆర్ అన్నారు. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి ఇప్పటి వరకు ప్రధాన ప్రతిపక్షం వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారి అని కేటీఆర్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఈ సందర్భం చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలపై అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈఆర్సీ ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తనతో పాటు మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు ఈఆర్సీని కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరారని, ఆ తర్వాత జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ మంత్రులు ప్రశాంత్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి ప్రజల తరపున వాదనలను గట్టిగా వినిపించారన్నారు. తాను స్వయంగా సిరిసిల్లలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ప్రజల వాదనను ఈఆర్సీకి ఒప్పించడం జరిగిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఈఆర్సీ ప్రజల నుంచి వచ్చిన తీవ్రమైన వ్యతిరేకతను, ప్రజాభిప్రాయ సేకరణను, ప్రధాన ప్రతిపక్షంగా తాము వినిపించిన వాదనలను పరిగణనలోకి తీసుకొని ప్రజలపై భారీ విద్యుత్ భారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంత్రించిన తీరు గొప్పదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలపై భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈఆర్సీకి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి జిల్లా కేంద్రంతో పాటు, నియోజకవర్గ కేంద్రాల్లో విద్యుత్ చార్జీల పెంపును ఆపినందుకు ప్రజల తరపున సంబరాలు చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ అండతో అక్రమ కేసులా..?



**మొదటి పేజీ తరువాయి**
హాజరై హరీశ్‌రావు మాట్లాడారు ఇప్పటివరకు 20 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. రేవంత్‌రెడ్డి వచ్చాక పాత స్కీంలను ఆపేశారన్నారు. రుణమాపీ చేయలేదు. నన్ను రాజీనామా చేయమంటున్నారని ఫైర్‌అయ్యాడు. ఎనముల రేవంత్ కాదు.. ఎగవేతల రేవంత్. ఢిల్లీకి మూటలు పంపేందుకు లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎంకు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా? రైతుబంధు ఇవ్వని కాంగ్రెస్‌ను ఉరికించాలి. పత్తి రైతులకు మద్దతు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారు. వరంగల్‌డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారు. సీఎం వచ్చిన తర్వాత బతుకమ్మ చీరలను ఆపేశారు. డెడ్ లైన్లు మారాయి.. పత్రికల్లో హెడ్ లైన్లు మారాయి.. కాని రైతు రుణమాఫీ మాత్రం ఓ లైన్ రాలేదు. సర్కార్ దవాఖానాల్లో మందులు కూడా లేవు. 29 జీవోతో నిరుపేద నిరుద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతుంది. రాష్ట్రంలో ప్రజాపాలన కాదు. పోలీసు పాలన సాగుతోంది. సీఎంకు పాలన మీద పట్టు లేదు. బీఆర్ఎస్ పోరాటంతోనే కరెంట్ బిల్లులు పెరగలేదు. వచ్చే అసెంబ్లీలో ప్రభుత్వం మెడలు వంచుతాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి అని హరీష్ రావు అన్నారు.

## నాకు ఏఐసీసీతో గ్యాప్ లేదు : సీఎం రేవంత్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**
గ్యాప్ లేదు. కాంగ్రెస్ శ్రేణులను కన్‌ఫ్యూజ్ చేయడానికే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. తెలంగాణలో ఏఐసీసీ అంటే తానే అని కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వం చేసే మంచి పనులకు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌పై కట్టుకథలు అల్లడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌లో సారాయిబుడ్లు బయటకొచ్చాయని సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీపావళి అంటే ఎవరైన క్రాకర్స్ కాలుస్తారు. కానీ, కేటీఆర్ అనధికార విదేశీ మద్యంతో దీపావళి వేడుకలు జరుపుకుంటున్నారా? అని ప్రశ్నించారు. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. సినిమాల్లో కూడా రాజమౌళిది ఒక స్టైల్.. రామ్ గోపాల్ వర్మది మరొక స్టైల్ అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం తెలుగు రాజకీయాల్లో కేసీఆర్ పనిఅయిపోయిందని విమర్శించారు. ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రకారం మూసీని అభివృద్ధి చేసి తీరుతామని అన్నారు. అవసరమైతే సమయం వచ్చినప్పుడు మూసీ పరివాహక ప్రాంతంలో పాదయాత్ర చేస్తా అని సంచలన ప్రకటన చేశారు. అక్రమ సొమ్ముతో బీఆర్ఎస్ సోషల్ మీడియాను కొనుగోలు చేస్తోంది. ఆ సోషల్ మీడియాతో ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయిస్తోందని మండిపడ్డారు. ఎంతో ఆలోచించే హైడ్రాను రంగంలోకి దింపా. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని మాట్లాడటం కరెక్ట్ కాదు. రియల్ ఎస్టేట్ రంగంలో దేశ వ్యాప్తంగా స్తబ్దత వచ్చిందని అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## బిలినియర్ల రాజ్యంగా భారత్

ఆర్థిక అభివృద్ధిలో 10 సంవత్సరాల పాలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టే కాలానికీ, ఫలాలు అందుకునే కాలానికీ మధ్యగల కాలం. పదేళ్లు అంటే చాలా ఎక్కువే. ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకులు పదేళ్లుగా వారే అధికారంలో ఉండటం గమనార్హం. కానీ అభివృద్ధి మంత్రంగా స్వదేశీ ఉద్యమంగా చేపట్టిన మేకిన్ ఇండియా పథకం దేశంలో వివిధ రంగాల అభివృద్ధి స్థాయిని పెంచలేకపోయింది. ఈ పథకం పురోగమనానికి అనేక రంగాల అల్పాభివృద్ధి అవరోధాలే కారణమని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేకపోవడం ఒకవైపు మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఉన్నాయి. దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడిదారులకు ముందుగా పెట్టుబడులు పెట్టలేరు. మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగతను కల్పించే బదులుగా నిరుద్యోగితను పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది.ఆనాడు మహాత్మా గాంధీ బ్రిటిష్ పారిశ్రామికవేత్తల ఉత్పత్తులకు వ్యతిరేకంగా స్వదేశీ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు చేపట్టిన స్వదేశీ ఉద్యమం నేడు మన ప్రధానమంత్రి చేపట్టిన మేక్ ఇన్ ఇండియా రెండూ ఒక్కటేనా? గాంధీజీ ప్రకారం పెట్టుబడి దారీ వ్యవస్థ నిరుద్యోగాన్ని నిర్మూలించలేదు. పరిపాలనా విధానాలు, చట్టాల ద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం. అటు రాచరిక వ్యవస్థకు ఇటు కమ్యూనిస్టు వ్యవస్థకు మధ్య మార్గమే ఇప్పటి ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ. ఇది ఆయా దేశాల జాతీయ వాదానికి సంబంధించిన వాదన. దేశ జాతీయవాదం ప్రజల కోసం ఉండాలి గాని పెట్టుబడిదారుల లాభాల కోసం కాకూడదని గాంధీజీ అభిప్రాయ పడ్డారు. మనదేశంలో 1920 శతాబ్దంలో ఏర్పడిన జాతీయవాదం దేశ స్వాతంత్రం కోసం అన్ని కులాలను మతాలను కలుపుకొని వలస పాలనకు వ్యతిరేకంగా ఆవిర్భవించింది. మాకు బ్రిటిష్ ప్రజలతో ఎటువంటి వ్యతిరేకత లేదు. బ్రిటిష్ పెట్టుబడిదారులతోనే వారి పెట్టుబడుల వలన మా దేశంలో ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగం పేదరికం ఏర్పడుతుందని మహాత్మా గాంధీ అన్నారుఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవంతో పెట్టుబడుల్లో, ఉత్పత్తిలో పెరుగుతున్నాయి గానీ ఆదాయ అసమానతలు తగ్గలేదు. 1890లో గాంధీ లండన్ విశ్వవిద్యాలయంలో లా డిగ్రీ చదివేటప్పుడు ఈ విషయాన్ని స్వయంగా గమనించి వివరించారు. వలస పాలకులు మనదేశంలో వసూలు చేసిందల్లా సముద్రాల్ని దాటించి పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండ్‌లో జరిగేటట్టుగా చూసుకున్నారు. మనదేశంలో ఆదాయాలు తగ్గి నిరుద్యోగం పెరిగింది. పెట్టుబడిదారీ విధానం చిన్న చిన్న ఉత్పత్తిదారులను నిర్వీర్యం చేసి నిరుద్యోగం పెరిగేటట్లు చేస్తుందని గాంధీజీ అభిప్రా యం. ఈ క్రమంలోనే 1920లో బ్రిటిష్ పెట్టుబడిదారులను వ్యతిరేకించిన భారతీయ పెట్టుబడిదారులు తర్వాత బ్రిటిష్ పెట్టుబడిదారులతోనే లాలూచీ పడ్డారు. అందుకే స్వదేశీ విదేశీ ఫైనాన్స్ పెట్టుబడిదారుల చారిత్రక నేపథ్యం తెలుసుకోకుండా, వారి స్వలాభాపేక్షతో కూడిన జాతీయవాదాన్ని అర్థం చేసుకోకుండా మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమో..? ప్రస్తుత పాలకులు ఆలోచించాలి. తాము ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ప్రజల కోసమా? పెట్టుబడిదారుల కోసమా? అనే ప్రశ్న వేసుకోవాలి. రోజురోజుకు ప్రస్తుత పాలకులు గాంధీజీ ఆర్థిక విధానాలకు ఎంత దూరం అవుతున్నారో గమనించాలి.2014 సెప్టెంబర్ 25న ప్రారంభించిన మేకిన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగతను పెంచాలని, అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని మన ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలి రోజుల్లోనే కోరుకున్నారు. పది వసంతాలు పూర్తయినాయి. 2014 నుంచి 2023 వరకు ఎఫ్‌డీఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఆటో మొబైల్ రంగంలో పురోగతి ఫార్మాసూటికల్ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారడం ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి రక్షణ రంగంలో కూడా స్వావలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు విద్యుత్, నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే సాగింది. దేశంలో పారిశ్రామిక రంగం తిరోగమనంలో పడింది అంటే డి ఇండస్ట్రియలైజేషన్ జరుగుతుందని చెప్పాలి. ఆనాడు గాంధీజీ స్వదేశీ ఉద్యమాన్ని చేపట్టి దేశంలో స్వదేశీ పరమైన పారిశ్రామికీకరణ జరగాలని విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని, స్వదేశంలో ఉపాధిని పెంపొందించాలని కోరుకోవడం మన పాలకులు మరిచినట్టు ఉన్నారు. కానీ పెట్టుబడిదారుల కనుసన్నల్లో ఉన్న మేకిన్ ఇండియా పథకం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులపై ఆధారపడిన మేకిన్ ఇండియా పథకం తిరోగమనంలోకి పోయింది. ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తుల వాటా మన స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల లేకుండా పోయింది. దేశంలో పరిశ్రమలు నిర్వీర్యమై పారిశ్రామిక రంగం పతనమైంది.మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగతను కల్పించే బదులుగా నిరుద్యోగితను పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులను నమ్ముకుని కార్పొరేట్ రంగానికి బలోపేతం చేసి చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలను నిర్వీర్యం చేయడం వలన ఉద్యోగిత, డిమాండ్, పెట్టుబడులలో ఆర్థిక వ్యవస్థలో తగ్గిపోయి ప్రజల కొనుగోలు శక్తి నిర్వీర్యమైంది. ఫలితంగా 2024లో ఆకలి సూచికలో 127 దేశాలలో మన దేశం 105వదిగా మిగిలింది. కొనుగోలు శక్తి లేక ప్రజలు దేశంలో ఉన్నారని తెలుస్తుంది. 2022లో ప్రచురించిన వరల్డ్ ఇన్ క్వాలిటీ రిపోర్ట్ ప్రకారం మన దేశంలో సంపన్నులు ఒక శాతం దగ్గర 40 శాతం పైగా సంపద ఉన్నది. బిలినియర్ల రాజ్యంగా భారత్ మారుతున్నదని ఈ నివేదిక తెలియజేస్తున్నది.

మేక్ ఇన్ ఇండియా స్వదేశీ ఉత్పత్తుల ఉద్యమంగా ప్రారంభించి 10 సంవత్సరాలైనా ఉద్యోగిత కానీ ఆదాయాలు కానీ పెరగక దేశ ప్రజలకు నిరాశ మిగిలింది.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

**– రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**
**– నవంబర్ 6 నుంచి ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ**

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, తీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10శాతం ఇండ్లను ర్యాండంగా



ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వకతిని జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు. సిద్దిపేట నుంచి పాల్గొన్న రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు. నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవు తుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు.మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డేవిడ్, జడ్పీ సీఈవో పురుషోత్తం, జడ్పీ నర్మద, సిపిఓ సుబ్బారావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, పురపాలక సంఘాల కమిషనర్లు, శాంత కుమార్, రవీందర్, వేంకటస్వామి, నరేష్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, మేప్మా పిడి , ఎంపీడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియకు శిక్షణ తప్పనిసరి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్రంగా ఇంటింటి సర్వేను నిర్వహించడానికి ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన శిక్షణను పొంది ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక ఆర్థిక సర్వే నిర్వహణలో సూపర్ వైజర్లు, నోడల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్. మొదటి వారంలో ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వే చేపట్టబోతున్న సందర్భంగా సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కులాల వారిగా సర్వేలో వివరాలు నమోదులు చేయాలని తెలిపారు. నిర్వహణకు పదిమంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్ వైజర్ ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే నిర్వహణలో మండల ప్రత్యేక అధికారి మండల నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గ్రామంలోని 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించనున్నట్లు తెలిపారు. ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, శివారు గ్రామాలు ఉంటే ప్రత్యేకంగా నెంబరు కేటాయించాలని తెలిపారు. సర్వేపై ప్రభుత్వం త్వరలోనే ఫారాలను ప్రకటిస్తుందని తెలిపారు. ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో సూపర్ వైజర్స్ పది శాతం కచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నవంబర్ 6వ తేదీ నుండి సర్వే మొదలవుతుందని, మండలాల వారిగా ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 2వ తేదీన మండల వారీగా ఎన్యూమరేటర్లుకు శిక్షణ ఏర్పాటు చేయాలని, 3, 4వ తేదీల్లో గ్రామపంచాయతీ, మున్సిపల్ రిజిస్టర్స్ ప్రకారం ఇండ్ల జాభితా తయారు చేయాలని తెలిపారు. నమోదులోజిల్లా



కోడ్, మండల కోడ్, ఎన్యూమ రేషన్ నంబర్స్ కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలక్టర్ నోడల్ అధికారిగా వ్యవరిస్తారని సబ్ కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ, సిపిఓ, ఆర్డిఓలతో కలిసి కోర్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారిగా అంటారని తెలిపారు. ఎంపీడీవోలు ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు రిపోర్టు ఇవ్వాలని సూచించారు. సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లును ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లోని అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేర బ్లాకు మించితే అదనపు ఎన్యూమరేషన్ బ్లాకులుగా కేటాయించి నమోదులు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాకులో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్యను నిర్ధారించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించి.ల్ (ఇంటి నంబరు, ఇంటి యజమాని పేరు వంటి వివరాలు) ఫారంలో నమోదు చేయాలని సూచించారు. సర్వే పూర్తి అయిన తదుపరి వివరాలు నింపిన స్టిక్కర్ ని ఇంటి గోడపై అతికించాలన్నారు. సర్వే నిర్వహణ ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు సర్వేలో ప్రజలతో గౌరవంగా, హుందాగా వ్యవహరించాలని తెలిపారు. ఈ



సర్వే యొక్క ప్రధాన ఉద్దేశంపై ప్రజలకి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. తయారు చేయబడిన ప్రశ్నావళిని ఉపయోగించి సమాచారాన్ని సేకరించాలని, ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. సూపర్వైజర్ లు ఫీల్డ్ ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని, ఏదేని సందేహాలు వస్తే వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, సిపిఓ బాబూరావు, సంక్షేమ అధికారి చిన్నయ్య, ఆర్డీవో మంగిలాల్, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి నిర్వహించారు

నేరేడుచర్ల, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల నాయి బ్రాహ్మణులు ఆధ్వర్యంలో ధన్వంతరి దేవి జయంతిని ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులదేవత ధన్వంతరి నాయి బ్రాహ్మణ యొక్క భారతదేశంలో మొట్టమొదటి ఆయుర్వేదిక దేవతగా వైద్య నారాయణగా భారత దేశ ప్రజలు ఆయుర్వేదిక పేరుపొందిని నాయి బ్రాహ్మణుడు మొదటి సర్జన్ గా పేరు పొందినాడు ఆధునిక యుగంలో ప్రజల యొక్క ఆరోగ్యానికి మూల ఆయుర్వేదిక్ ని ప్రజలకు పరిచయం చేసిన ఆధునిక యుగంలో ఇప్పుడున్న వైద్య విధానానికి ముందుటనే నాయి బ్రాహ్మణులు ఆయుర్వేదికంగా మూల పురుషులుగా భారతదేశానికి వైద్యాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షుడిగా మెగరాల వాసు ప్రధాన కార్యదర్శిగా కాపర్తి శీను గౌరవ అధ్యక్షులు మెగరాల సత్యనారాయణ కోశాధికారి మేడిపల్లి



నాగయ్య సమ్మెట వెంకన్న, కార్తీక్ పేరూరి శివ నాగరాజు వరుణ్ వెంకన్న, వీరబాబు, మెగరాల ఉదయ్ సుందర్ నాగయ్య వెంకన్న తిరుమలగిరి నాగయ్య, జంపాల వెంకన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల గ్రామం నుండి భారీగా రైతు నిరాసన ర్యాలీ



వనపర్తి జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామం నుండి మంగళవారం జరిగిన బిఆర్ఎస్ రైతు నిరసన కార్యక్రమానికి. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మంగళ వారం ఉదయం భారీ ర్యాలీ తో తరలి వెళ్ళడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాలపల్లి రవీందర్ రెడ్డి, చిన్నారెడ్డి, చిన్న మాసిరెడ్డి బాల్రెడ్డి, గున్న సాయి రెడ్డి, గౌనికాడి ఆటో కృష్ణయ్య,చిన్న బాల్రెడ్డి, రవీందర్ రెడ్డి, నడిపి సవారన్న,పసుల రాములు,మన్నెపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజల సాయం అభినందనీయం

**- ఎస్సై కురుమయ్య**

**- ఎస్సైకి రూ.70 వేల చెక్కు అందజేసిన యంకి గ్రామ ప్రజలు**



నర్వ, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): సీసీకెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజల సాయం అభినందనీయమని ఎస్సై కురుమయ్య అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు 70 వేల రూపాయల చెక్కును మంగళవారం ఎస్సైకి అందజేశారు. మండలంలోని యంకి గ్రామంలో ఎస్సై కురుమయ్య ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ంఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలు నివారించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గ్రామంలో ఏవైనా గొడవలు జరిగినప్పుడు సీసీ కెమెరా ఆధారంగా కేసు నమోదు చేయవచ్చునని తెలిపారు. రాత్రి సమయాల్లో ఏవైనా దొంగతనాలు జరిగితే సీసీ కెమెరాలు ఆధారంగా దొంగను పట్టుకోవచ్చునని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా క్రైమ్ రేటు తగ్గించవచ్చని, నేరాలు అదుపులోకి వస్తాయని, ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులకు సమానమని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. మహిళలు బంగారు ఆభరణాలను ధరించి ఒంటరిగా ప్రయాణాలు చేయడం మంచిది కాదని,వాటిని జాగ్రత్తగా సేఫ్టీ ప్లేస్ లో భద్రపరుచుకోవాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు ఇంటికి వచ్చినప్పుడు ఇంటిలోకి రానివ్వకుండా, వీలైనంత వరకు దూరంగా ఉండి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు ఊరి ప్రయాణాలు చేసే సమయంలో మీ వివరాలను పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని,అలాగే మీ పక్కింటి వారికి చెప్పాలన్నారు. మండలంలో ఎక్కడైనా గుర్తుతెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. నేరాల నియంత్రణకు తమ వంతు భాధ్యతగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక గ్రామ ప్రజలను అభినందించారు. ఎస్ఐ శేఖర్ కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు తన వంతు సాయంగా 5వేల రూపాయిలు ఇచ్చారు అని ఎస్సై తెలియజేసారు.

# జర్నలిస్టుకు ఆర్థిక అందజేసిన టీయూడబ్ల్యూజే ఐజేయు నాయకులు



దేవరకద్ర, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ జర్నలిస్టు సూరంపల్లి శ్రీనివాసచారి లివర్ కు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని డిశ్చార్జి అయి కొత్తకోటలోని ఇంటిదగ్గర కోలుకుంటున్నాడు. తీవ్ర అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందుల్లో శ్రీనివాసులు కుటుంబ సభ్యులు ఉన్నారని తెలుసుకున్న టియుడబ్ల్యూ జేఐజేయు ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కొండన్న యాదవ్ తన స్నేహితులకు జర్నలిస్టు శ్రీనివాసులు ఆరోగ్యం మరియు ఆర్థిక పరిస్థితి గురించి వివరించగా వారు స్పందించి కొంత డబ్బు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. వారు ఇచ్చిన డబ్బుతో పాటు సొంతంగా మరికొంత డబ్బును ఇచ్చేందు కు కొండన్న యాదవ్ ముందుకు వచ్చాడు. మంగళవారం యూనియన్ నాయకులు కొత్తకోటలోని జర్నలిస్టు శ్రీనివాసులు చారి ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం శ్రీనివాసులు చారి భార్య ప్రభావతికి 50 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలోటి యు డబ్ల్యూ జే ఐ జే యు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమ్మడి జిల్లా ఆంధ్రజ్యోతి బ్యూరోఇంచార్జ్ రవీందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సాక్షి జిల్లా ఇన్చార్జి బోలె మోని రమేష్, మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పోలిశెట్టి బాలకృష్ణ, కొంతం ప్రశాంత్, సీనియర్ జర్నలిస్టు శ్యాంసుందర్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు వెంకట్ గౌడ్, జర్నలిస్టులు గోపాలకృష్ణ, పురుషోత్తం యాదవ్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల నియంత్రణ పెంపు పై సమావేశం







మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): భూగర్భ జలాల నియంత్రణ పెంపు పై మంగళవారం, కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా భూగర్భ జలాల శాఖ అధికారి వేముల సురేష్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల సురేష్, మాట్లాడుతూ నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కార్యక్రమంలో భాగంగా జిల్లా భూగర్భ జలాలు శాఖ, షేర్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా భూగర్భ జలాలు అడుగంటిపోతున్న తరుణంలో వర్షపు నీరును ఎలా నిల్వా చేయాలి, ఇండ్లలో, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పరిశ్రమల్లో, ఇంకుడుగుంత లు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలు పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు ప్రతీ ఒక్కరికీ బాధ్యతయుతంగా వ్యవహరించాలని, చెక్ డ్యాంల నిర్మాణం, వర్షపు నీటి ప్రవాహం కట్టల నిర్మాణం, చెయ్యాలని, చెట్లు నాటడం ద్వారా వర్షాలు కురిసే అవకాశం ఉంటుందనీ, నీరు ను వృదా చేయకుండా అందరికీ చైతన్యం కల్పించడానికి క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల పరిరక్షణ కు సంబంధించి వ్యాసరచన పోటీలు, సైన్స్ ఫెయిర్స్, తదితర పోటీ కార్యక్రమాలు, నిర్వహించడం జరిగిందని ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రజిత, సాంబయ్య, సుధాకర్, కృష్ణమోహన్, సుబ్బారావు వనిత, హార్టికల్చర్, వ్యవసాయ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి పాల్వాయి రమేష్

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**మృతదేహాకి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే**



నేరేడుచర్ల, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండల కేంద్రంలో పాల్వాయి రమేష్ అకాల మరణం చెందడంతో ఆయన యొక్క పార్థివ దేహం పై మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఉన్నత కుటుంబంలో పుట్టినప్పటికీ కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేసేవాడని ఆయన కొనియాడారు తన నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు టిడిపిలో కొనసాగాలని ఆయన మరణం పేదలకు తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. నేరేడుచర్ల ఉమ్మిడి మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన అతని కలిసి విన్నవించితే దయార్థ హృదయంతో ఆర్థిక సహాయం అందించేవాడని కొనియాడారు ప్రస్తుత సమాజంలో స్వార్థం కోసం బతుకుతున్న ప్రజల మధ్య ప్రజల కోసం పనిచేసిన ప్రజా సమస్యలను అర్థం చేసుకొని వారి బాధను తీర్చడంలో ముఖ్య భూమిక పోషించాడని ఆయన తెలిపారు ఆయనతోపాటు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ నేరేడుచర్ల రూరల్ సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖచ్చితత్వంతో పశుగణన నమోదు చేపట్టాలి

**- పశు గణనకు ప్రజలు సహకరించాలి**

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**



ములుగు జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): జిల్లాలో అత్యంత ఖచ్చితత్వంతో పశు గణాంకాల నమోదు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పశు గణన వాల్‌పోస్టర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి కె. కొమురయ్య తొ కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేటి నుంచి నాలుగు నెలల పాటు (29 ఫిబ్రవరి 2025 వరకు) 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతున్నదని, ఇందుకోసం. జిల్లాలో 28 మంది పశుగణనకర్తలు, 9 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని 9 మండలాలు 336 రెవెన్యూ గ్రామాల్లో పశు గణన జరుగుతుందన్నారు. జిల్లాలోని 99459 మంది కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్‌లో నమోదు చేయనున్నట్లు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని ఈ నేపథ్యంలో ప్రజలు,రైతులు గణనకర్తలకు సహకరిస్తూ కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నరసింహ, డాక్టర్ బీ.నవత, పశు వైద్యాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం గోదాములలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఆకస్మిక తనిఖీ



గోవిందరావుపేట, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): మంగళవారం గోవిందరావుపేట మరియు తాడ్వాయిలో గల రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా జిల్లా రైస్ మిలర్ల ద్వారా అనుమతించి నిల్వ ఉంచిన బియ్యం గోదాములను పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ బి.రాంపతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బఫర్ గోదాంలలో ఉంచిన బియ్యం నిలువలు ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ఎ క్యూ ప్రమాణాలకు లోబడి మాత్రమే ఉన్నాయని తెలియజేశారు, మరియు గోదాము అధికారులకు మరియు టెక్నికల్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు రైస్ మిల్లర్ల నుంచి మిలింగ్ చేసి కష్టం మిలింగ్ క్రింద వచ్చిన బియ్యాన్ని వాటి నాణ్యత ప్రమాణాలను పరిశీలించి మాత్రమే తీసుకోవాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. అదేవిధంగా గోవిందరావుపేట మరియు పసర పరిధిలోని పలు రేషన్ షాపులను తనిఖీ చేశారు. అక్కడ కూడా బఫర్ గోదాముల నుంచి వచ్చిన బియ్యం చాలా బాగున్నాయని మరియు బలవర్ధకమైన బియ్యం వస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ షాపుకు వచ్చిన రేషన్ కార్డు దారులతో మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం నాన్యత ఎలా ఉన్నాయని అడగగా! కార్డు దారులు రేషన్ షాపుల ద్వారా ప్రస్తుత ప్రభుత్వము ఏర్పాటు అయిన తర్వాత సరఫరా అవుతున్న బియ్యం మంచి నాన్యత ప్రమాణాలతో, మంచి పోషకాలు కలిగిన బలవర్ధకమైన బియ్యం సరఫరా అవుతున్నాయని, ప్రతినెలా రేషన్ షాపుల నుండి తీసుకొని తింటున్నామని, చాలా రుచికరంగా ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారు.

# పాల్వాయి రమేష్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**నిజాయితీ కల ప్రజా సేవకుడు**

**టిడిపి పార్టీకి తీరని లోటు**

**మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కిని నరసింహులు**



నేరేడుచర్ల, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాల్వాయి రమేష్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, నల్లగొండ పార్లమెంటు కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి రాష్ట్ర పార్టీ నాయకులు నెల్లూరి దుర్గాప్రసాద్, హుజూర్నగర్ నియోజకవర్గ కన్వీనర్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ లు అన్నారు. రమేష్ మృతదేహంపై పార్టీ జెండాను కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని రమేష్ సేవలను కొనియాడారు. రమేష్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ కన్వీనర్ ముప్వ అరుణ్ కుమార్, దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ వస్కుల కృష్ణయ్య, నేరేడుచర్ల పట్టణ, మండల పార్టీ కన్వీనర్లు పోనుగోటి జంగయ్య, ఇంజమూరి వెంకటయ్య, గరిడేపల్లి మండల పార్టీ కన్వీనర్ కీసరి నాగయ్య ముదిరాజ్, పాలకీడు మండల పార్టీ కన్వీనర్ పొదిల్లా అమరయ్య, చింతలపాలెం మండల పార్టీ కన్వీనర్ మేకల రామారావు యాదవ్, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బానోత్ వెంకట్రామనాయక్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోజుపతి పార్లమెంటు నాయకులు పోలగాని సురేష్ గౌడ్, బీసీ సెల్ పార్లమెంట్ నాయకులు బెల్లంకొండ రామ జోగి తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఎస్ కే అలీ, హుజూర్నగర్ మండల నాయకులు నేలపట్ల అంజయ్య గౌడ్, హుజూర్నగర్ పట్టణ నాయకులు తమ్మిశెట్టి రాములు, గరిడేపల్లి మండల నాయకులు గుండు వెంకటేశ్వర్లు గౌడ్, నల్లగొండ పట్టణ కన్వీనర్ గుండు వెంకటేశ్వర్లు, మిర్యాలగూడెం నియోజకవర్గ నాయకులు అనంత రాములు, మచ్చ సైదులు, రాయిరాల నాగేందర్, ఇండ్ల గణేష్ అంజయ్య వెంకటేశ్వర్లు చిక్కుళ్ళ కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# దీగ్రస్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే విజయం

**- మాణిక్ రావ్ టాక్రే నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే**



వనపర్తి జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): మహారాష్ట్ర రాష్ట్రంలోని దీగ్రస్ నియోజకవర్గంలో జరుగుతున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాణిక్ రావు ఠాక్రే అఖండ విజయం సాధిస్తారని అందుకు తాము అహర్నిశలు కష్టపడతామని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తనపై విశ్వాసం ఉంచి దిగ్రస్ నియోజకవర్గానికి ఎన్నికల సమన్వయకర్తగా తనను నియమించిందని తనపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మంగళవారం దీగ్రస్ నియోజకవర్గం ధార్వా తాసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మాణిక్ రావు ఠాక్రే నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంతో నమ్మకంతో తమను దీగ్రస్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించిందని మాణిక్ రావుఠాక్రేని భారీ మెజారిటీతో గెలిపించేందుకు తాము అన్ని విధాలుగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# డిడిఎన్ఎస్ మహబూబ్నగర్ కార్యదర్శిగా శ్రీధర్ జోషి ఎన్నిక



ఆత్మకూర్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి మహబూబ్నగర్ డిడిఎన్ఎస్ అర్చక సంఘం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యవర్గ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఇట్టి కార్యవర్గంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా రవికుమార్ మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శిగా ఆత్మకూరువాసి శ్రీధర్ జోషి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు బాధ్యతలు స్వీకరించారు. తమ వంతుగా డిడిఎన్ఎస్ జిల్లా స్థాయిలో అన్ని విషయాలలో ముందుండి సంఘానికి అభివృద్ధి పరిచేందుకు ముందు ఉంటానని ఈ సందర్భంగా శ్రీధర్ జోషి తెలిపారు. అనంతరం నూతన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీధర్ జోషికి రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ వనపర్తి జిల్లా అధ్యక్షులు లక్ష్మీకాంతాచార్యులు, పలువురు పెద్దలు ప్రముఖులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# క్వింటా ధాన్యానికి 2820 రూ. చెల్లించాలి

**– మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ డిమాండ్**



ములుగు జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రికి రైతు పండించిన పంటకు క్వింటాకి 500 రూపాయల బోనస్ ప్రకటిస్తానన్న ప్రభుత్వం పైన మండిపడుతున్న ములుగు జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరి పంటను పండించే వారు రాష్ట్రంలో 60 లక్షల 39 వేల ఎకరాలు నేడు రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం జరిగితే, దిగుబడి ఒక కోటి 46 లక్షల 28 మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి రావడం జరిగింది. రాష్ట్రంలో సన్న ధాన్యం 36 లక్షల 80 వెయిల సాగు విస్తీర్ణం చేస్తే దిగుబడి 88 లక్షల తొమ్మిది వేల మెట్రిక్ టన్నులు పంట పండించడం జరిగింది. దొడ్డు రకాల సాగు విస్తీర్ణం 23 లక్షల 59 వేల ఎకరాలు ఉంటే దిగుబడి 58 లక్షల 18 వేల మెట్రిక్ టన్నుల ఉందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2320 రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలు మొత్తం బోనస్2820 రూపాయలు క్వింటాకి చెల్లించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని తెలిపారు. మొత్తం రాష్ట్రంలో ఉన్న రైతులకు ?7314 కోట్ల రూపాయలు బోనస్ రైతులకు చెల్లించ వలసిన అవసరం ఇందులో సన్న వడ్లు పండించిన రైతులకు 4404 కోట్ల రూపాయలు. దొడ్డు వడ్లు పండించిన రైతులకు 2909 కోట్ల రూపాయలు చెల్లించవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రావలసిన బోనస్ ప్రకటించకుండా రైతు పండించే పంటకు గ్రామాలలో సిసిఎల్ కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ప్రైవేట్ వ్యవస్థకి అమ్మితే బోనస్ వర్తించదాని చెబుతూ సిసిఎల్ కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఇప్పటివరకు రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు.

# సర్వే నమోదులో పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు నమోదులో పొరపాట్లకు తావివ్వరాదని, పటిష్టంగా చేపట్టేందుకు పూర్తి స్థాయిలో శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే వివరాల నమోదు పై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా మాస్టర్ ట్రైనర్స్ తో మండల స్థాయి ట్రైనర్స్ కి విద్యా శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన సర్వే పై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సర్వేను చేపట్టే విధానం పైన ఎన్యూమరేటర్ లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కోడ్ తో పాటు మండలం, గ్రామ పంచాయతీ, హాబిటేషన్ కోడ్ లను తప్పక నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లలోని అన్ని కుటుంబాలను కచ్చితంగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రాము, ఈ.డి.ఎం. గౌతమ్, డి.సి.ఈ.బి.మాస్టర్ ట్రైనర్ రామరాజు, మండల మాస్టర్ ట్రైనర్ లు పాల్గొన్నారు.

# స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాలు

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరిధిలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో స్వీప్ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు కోసం విస్తృతంగా ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించే యాక్షన్ ప్లాన్లో భాగంగా ఓటరు చైతన్య కార్యక్రమాలపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ నుండి 26 వ తేదీ వరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు తెలిపారు. నవంబరు ఒకటో తేదీన ఓటరు నమోదు కార్యక్రమం లో భాగంగా కళాశాలల్లో 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదయ్యేందుకు కార్యక్రమం, క్యాంపస్ అంబాసిడర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. నవంబర్ 2వ తేదీన నెహ్రూ యువ కేంద్ర, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. 7వ తేదీన గిరిజన గ్రామాలలో ఓటర్ నమోదు కార్యక్రమం 8వ తేదీన మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం, రంగోలి మెహందీ కార్యక్రమాలు, 12వ తేదీన భావి ఓటర్లైన పాఠశాల, కళాశాలల విద్యార్థులతో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ సమావేశాలు, 19వ తేదీన చునావా పాఠశాల మరియు మీ బిఎల్ఓ గురించి తెలుసుకోండి కార్యక్రమాలు కంప్లీట్ 26వ తేదీన ఓటరు చైతన్యంపై ర్యాలీ, 2కె రన్, మానవహారం కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, ఆర్డీవో నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా ఖజానాధికారి, స్వీప్ నోడల్ అధికారి శ్రీనివాస్ కుమార్, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, ఇతర అధికారులుహొపాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగాం మండలం శామీర్ పెట్ , వడ్లకొండ లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్, ధాన్యం కొనుగోలు కు కావలిసిన పరికరాలను, గోనె సంచులను అధికారులు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కేంద్రాలకి ధాన్యం తెచ్చే ప్రతీ రైతుకి టోకెన్ లను జారీ చేయాలనీ టోకెన్ల ప్రకారమే కొనుగోలు జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకి తరలించాలన్నారు. ప్రతి కేంద్రంలో రైతులకు కావలిసిన తాగునీరు, నీడ లాంటి కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కు సంబందించిన రికార్డులను, ఆన్లైన్ లో చేసే ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం తీసుకొచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి కొనుగోలు ప్రక్రియ లో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు

# ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లాకు సంబంధించి రెండు నియోజకవర్గాలైన పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్ల ముసాయిదా ప్రచురణ జాబితాను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడుదల చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల ముసాయిదా జాబితా పై ఏవైనా అభ్యంతరాలు, మార్పులు చేర్పులు ఉన్నట్లయితే మరియు నూతనంగా ఓటరు నమోదు చేసుకునేవారు నవంబర్ 28వ తేదీ వరకు సంబంధిత ఓటరు నమోదు అధికారి మరియు రెవెన్యూ డివిజినల్ అధికారికి గాని తహసిల్దార్ కార్యాలయాలలో గాని, ఆన్లైన్ ద్వారా https://voters.eci.gov.in/ ద్వారా గాని Voter Helpline మొబైల్ ఆప్ ద్వారా గాని నమోదు చేసుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఓటర్ల జాబితాకు సంబంధించిన ప్రచురణ జాబితా, సిడిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అందజేశారు. ఈ సమావేశంలో ఇలా రెవెన్యూ అధికారి వైవి గణేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, ఎండి నేహల్, రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, మణి, లక్ష్మణ్, శ్యాంసుందర్ తదితరులుహొపాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రోడ్ల భవనాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోకుండా ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు సక్రమంగా లేకపోవడం, సైనేజ్బోర్డు లు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ శాఖలు అలాంటి ప్రదేశాలను గుర్తించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్,రవాణా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పట్టణాలలో సరయిన పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైనే పార్కింగ్ చేసే చేస్తున్నారని, మున్సిపల్ అధికారులు పార్కింగ్ స్థలాలను గుర్తించాలన్నారు. గతంలో సమావేశంలో గుర్తించిన 17 బ్లాక్ స్పాట్స్ పై తీసుకొన్న చర్యలపై సమీక్షించారు. గతంలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించిన 17 పనులలో 15 పనులు పూర్తి చేశారని మిగతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. యువత ట్రిబుల్ బైక్ డ్రైవింగ్ చేస్తున్నారని, ఓవర్ టేక్ డ్రైవింగ్ చేయకుండా కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు రోడ్ భద్రత, ప్రమాదాలు నివారించుటకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. హైవే రోడ్ల పైన స్పీడ్ బ్రేకర్స్ అలాగే, మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని అన్నారు. టూ విల్లర్ పై వెళ్ళుటకు రోడ్లకు ఇరు వైపుల మార్క్స్ ను తరచూ పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫోర్త్ లైన్స్ రోడ్స్ ఉన్నచోట్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా క్యాష్ బెరియర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో వాహనాల వేగాన్ని నియంత్రించుటకు డబుల్స్ స్టిక్స్ ను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. 18.సంవత్సరాల లోపు పిల్లల డ్రైవింగ్ చేయకుండా చూడాలని, హైవేలలో చీకటి వల్ల ప్రమాదాలు కలిగే అవకాశం ఉన్నందున సరైన లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా డిసిపి రవీందర్ మాట్లాడుతూ మామునుర్ ఎయిర్పోర్ట్ హైవే ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున స్పీడ్ బ్రేకర్లు తో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిసిపి రవీందర్, ఆర్ అండ్ బి అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి జైపాల్ రెడ్డి ,జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జ్ఞానేశ్వర్,
నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సతీష్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రోడ్ సేఫ్టీ హైదరాబాద్ రవి , టిజిఆర్టీసీ డి ఎం మోహన్ రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మూసి నది ప్రక్షాళనకు మద్దతు ఇవ్వండి

**– రైతులు, ప్రజలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ విజ్ఞప్తి**



హైదరాబాద్: యాదాద్రి భువనగిరి జిల్లా, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అడ్డగూడూర్ మండలం మానాయకుంట గ్రామం లో తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి మూసి రైతుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమానికి .ముఖ్య అతిథులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలకు మంచి చేయాలి మురికి కూపంలో బతుకుతున్నటువంటి ప్రజలకు దారి చూపాలి అన్న ఆలోచనతోటి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి కార్యక్రమం మూసి ప్రక్షాళన పేద ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోకుండా ప్రతిపక్ష పార్టీలు కేవలం ప్రభుత్వాన్ని బదునామ్ చేయడం లక్ష్యం గా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తుండే విధంగా ఒక ఆధునిక సిటీగా హైదరాబాద్ ని తీర్చి దిద్దుతుంటే దరిద్రపు ఆలోచన తో విష ప్రచారం చేస్తున్నారు.కమిషన్ లు తినే అలవాటు మీది, మాకు లేదు కమిషన్ లకు అలవాటు పడ్డ మీకు నిద్ర పడుతలేదు.అవుసరం అయితే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంచి పని చేసేపుడు మంచి మాట్లాడాలి కాని చిల్లర మాటలు చిల్లర చేష్టలు చేయకండి హైదరాబాద్ కి బెంగళూరు చెన్నై నగరాల పరిస్థితి రావద్దు అని సీఎం రేవంత్ రెడ్డి ముందు చూపుతో చేస్తుంటే సోషల్ మీడియా లో చిల్లర ప్రచారం చేస్తున్నారు.చేస్తే ప్రజలు నమ్మరు మూసి నది మీద ఎంతో మంది ప్రజలు, రైతులు ఆధారపడి ఉన్నారు.కాని ఆ కాలుష్యం వల్ల పండించే పంట అమ్మకునే పరిస్థితి లేదన్నారు. సమస్యలు పరిష్కారం దిశగా మా ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారు..పదేండ్ల లో వాళ్ళు చేయలేనిది మేము చేస్తున్నాం కాబట్టి వాళ్ళు ఓర్వలేక పోతున్నారు.ప్రపంచంతో పోటీ పడే నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దుతాం.ఇది సుందరీకరణ కోసం కాదు.. ఇది మూసీ పునరుజ్జీవనం కోసంమూసీ మురికి నుంచి ప్రజలను కాపాడాలనేదే మా ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నం..మూసి ప్రక్షాళన చేసి గోదావరి నీళ్లు తెచ్చి మూసిని సస్య శ్యామలం చేస్తాం హైదరాబాద్ మురికి, కంపెనీ వ్యర్థలా తో మూసి కలుషితం అవుతుంది.దీని వల్ల తరాతరాలు ఇబ్బంది ఎదురుకుంటారు.ఫార్మ్ హౌస్ లో పండుకొని కాళేశ్వరం కట్టిండు కెసిఆర్ హైదరాబాద్ నగరాన్ని ఇస్తాంబల్, న్యూయార్క్ లండన్ చేస్తా అన్నాడు ఇంట్ల పండుకుంటే అయితదాబీజేపీ నాయకులు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ మాట్లాడుతారు ప్రధాని మోడీ సభర్మతి నది ని ప్రక్షాళన చేస్తే మంచిది.. రేవంత్ రెడ్డి మూసి ని ప్రక్షాళన చేస్తే అడ్డుపడుతురని విమర్శించారు.ప్రజల సంక్షేమం మీకు పట్టవు... రైతులను కాపాడడం కోసం దీపావళి తర్వాత నకిరేకల్ లో, చివరగా ఇబ్రహీంపట్నం లో లక్ష మందితో సభలు పెడుతాం సోషల్ మీడియా లో వచ్చే తప్పుడు ప్రచారం నమ్మకండి ప్రజలారా...ఇటువంటి దుర్భరమైన పరిస్థితిలో ఉన్న మూసీ నదిని ప్రక్షాళన చేసి నాటి పరిస్థితి తెచ్చుకుందాం భావితరాలకు రక్షణగా ఉందాం... కాపాడుకుందాం..కాబట్టి మీ రైతులందరికీ విన్నపం చేస్తున్న మూసి ప్రక్షాళన చేయాలంటే మీ సపోర్ట్ అవుసరం ఉంది పరివాహక రైతులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి మూసి నది ప్రక్షాళనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాసోజు శంకరమ్మ, సీనియర్ నాయకులు జ్ఞాన సుందర్, మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య, శాలి గౌరారం అధ్యక్షులు సమరం రెడ్డి, మోత్కూర్ మండలం పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ,అడ్వకెట్ యుగంధర్, ముఖ్య నాయకులు. మహిళా కాంగ్రెస్ నాయకురాలు పద్మ, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**– ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు 6టీవీ రిపోర్టర్ పై హత్యాయత్నానికి పాల్పడ్డ వారిని శిక్షించాలి**

**– డి.ఎస్.పి సీఐ లకు వినతి పత్రం ఇచ్చిన జర్నలిస్ట్ సంఘం**



పాలకవీడు, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హుజూర్ నగర్ నియోజక వర్గ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట హుజూర్ నగర్ నియోజకవర్గ 6టీవీ రిపోర్టర్ సందీప్ పై హత్యాయత్నానికి నిరసనగా జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ వారు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులపై దాడులు జరిగితే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. 6టీవీ వెచ్చ సందీప్ పై కత్తులతో హత్యాయత్నం చేసిన వ్యక్తులను, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలన్నారు. అసెంబ్లీ, పార్లమెంటులో జర్నలిస్టుల రక్షణ చట్టంపై తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సిఐ చరమందరాజు లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దొంతగాని రాజరమేష్ , త్రిపురం రమేష్ రెడ్డి, పండ్ల నాగరాజు, తండు వెంకన్న గౌడ్,వట్టికూటీ మహేష్, జెట్టి తేజస్, దేవరం వెంకటరెడ్డి, కాంపాటి సందీప్, వసుపు జయరాజు, తండు నరేష్, వి6 నరేష్, కిత రామనాథం, రాంప్రసాద్ గౌడ్, జానీ పాషా, నాగుల్ మీరా,ఆత్కూరి వెంకటేష్ ఇట్టుమల్ల నరేందర్, పెండుర్తి సతీషు, నక్క నరేష్ బండి నాగేశ్వరావు, పాల్గొన్నారు.

# మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

వరంగల్ జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము, మై భారత్ డిపార్ట్మెంట్ సౌజన్యంతో, నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అనే కార్యక్రమంలో భాగంగా మేరా యువభారత్ తో దీపావళి పండగ అనే నినాదంతో వరంగల్ పట్టణంలోని వివిధ ట్రాఫిక్ కూడళ్లలో 500 మంది (రెండు రోజులుగా) యువత ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మేరా యువ భారత్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు నిన్నటి రోజు ఏసిపి ట్రాఫిక్ వరంగల్ మరియు వరంగల్ హనుమకొండ కాజిపేట్ డివిజన్స్ యొక్క ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సహకారంతో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని వరంగల్ మరియు హనుమకొండ చౌరస్తా నుండి వయా పోలీస్ హెడ్ కోటర్స్ నుండి అదాలత్ జంక్షన్ వరకు మేరా యువ భారత్ వాలంటీర్లు మరియు యూత్ మరియు కిట్స్ కాలేజ్, సి డి సి కాలేజ్ విద్యార్థిని విద్యార్థులచే ట్రాఫిక్ జంక్షన్ ల దగ్గర వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ రూల్స్ ని వారికి తెలియపరుస్తూ వారి యొక్క ప్రాణాలను కాపాడుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా డిస్టిక్ యూత్ ఆఫీసర్ చింతల అన్వేష్ గారు మరియు నెహ్రూ యువ కేంద్ర ఏ సిటీ దేవీలాల్ గారు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ఈసం నారాయణ మరియు ఎక్స్ ఎన్ వై వి వెల్దండ సురేష్ గారు మరియు మేరా యువ భారత్ వాలంటీర్లు ఈ యొక్క ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది. ఈ వార్షికోత్సవాలు ఈనెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు కొనసాగనున్నాయని ఇందులో భాగంగా ఈ రోజు నగరంలోని మార్కెట్ పరిసరాలను శుభ్రపరచడం మరియు రేపు ఆసుపత్రుల పరిసరాల్లో రోగులకు సహాయపడుట వంటి కార్యక్రమాలు జరగనున్నాయని మై భారత జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు. నేడు ఏనుమాముల మార్కెట్లో మై భారత్ స్వచ్ఛత సేవ మేరా యువ భారత్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ఈరోజు స్వచ్ఛత హి సేవ అనే కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మరియు వరంగల్ కూరగాయల మార్కెట్ ఆవరణంలో పరిసరాల పరిశుభ్రత కరపత్రాలతో పరిశుభ్రతపై అవగాహన మరియు స్వచ్ఛతపై పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు విద్యార్థులచే పరిసరాల పరిశుభ్రత మరియు పరిసరాలులో ఉన్నటువంటి చెత్తాచెదారంను తీసివేయడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ గ్రేడ్ సెలక్షన్ నిర్మల గారు మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. నెహ్రూ యువ కేంద్ర అధికారి చింతల అన్వేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రసంగిస్తూ ప్రపంచంలోనే యువత ఎక్కువగా ఉన్న దేశం భారతదేశం అని యువత తలుచుకుంటే భారతదేశం మొత్తం అనతి కాలంలోనే పరిశుభ్ర భారత్గా మారుతుందని, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను నిర్మూలించి పచ్చదనం కోసం శ్రమించాలని, ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన ఏనుమాముల మార్కెట్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్నామని, రైతులు కార్మికులు కూలీలు మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రయత్నించాలని కోరారు. వరంగల్ కూరగాయల మార్కెట్లో ముఖ్య అతిథులుగా మహానగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ బొమ్మన రాజారెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ ముఖ్య అతిథులుగా హాజరై కూరగాయల ఆకుకూరల వ్యర్థాలను రోడ్డు మీద వదిలిపెట్టకుండా పరిశుభ్రత పాటించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం విద్యార్థిని విద్యార్థులు, కిట్స్ కాలేజ్ జాతీయ సేవా పథకం విద్యార్థులు మరియు మై భారత్ వాలంటీర్లు మరియు ఎన్వైకే యువజన సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా చెత్తను పరిశుభ్రపరిచారు. అందరూ కలిసి మార్కెట్ యార్డుల దగ్గరికి తిరుగుతూ చెత్త కనబడ్డ ప్రతి చోట ఏరువేస్తూ మార్కెట్ పరిసరాలను పరిశుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర దేవీలాల్ మరియు నేషనల్ యూత్ అవార్డు ఆకులపల్లి మధు మరియు నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ వెల్దండ సురేష్ లు, మార్కెట్ కమిటీ సభ్యులు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి బృందం, మార్కెట్ ఉద్యోగులు కార్మికులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# అండర్ 14 ఖోఖో పోటీల్లో ఎంపికైన విద్యార్థి కావ్య



ఆత్మకూర్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అండర్ 14 ఖోఖో పోటీల్లో ఆత్మకూరు పట్టణానికి చెందిన కావ్య ఎంపికైంది. ఆత్మకూరు పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కావ్య ఎనిమిదవ తరగతి చదువుతుంది ఉమ్మడి జిల్లా ఖో ఖో జట్టుకు ఎంపిక కావడం పట్ల కోచ్ కధర్ మరియు ఫిజికల్ డైరెక్టర్ సంతోషి మురళి మరియు స్థానిక మండల విద్యాశాఖ అధికారి కొండాపురం బాలరాజు కావ్యను అభినందించారు.

# సందీప్ ని పరామర్శించిన విశ్వహిందూ పరిషత్ నాయకులు



పాలకవీడు, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో జాన్ పహాడ్ దర్గా దగ్గర అయ్యప్ప మాల ధారణలో ఉన్న వెచ్చ సందీప్ పై జరిగిన హత్యా ప్రయత్నం సంఘటన గురించి తెలిసిన వెంటనే విశ్వహిందూ పరిషత్ జాతీయ మీడియా అధికార ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్, మామిడి సత్యనారాయణ ప్రేమ్ గాంధీ,బాలా వెంకటేశ్వర్లు, కనపర్తి రాంప్రసాద్, మాలోతు అరుణ్ పుల్లెంల సైదులుతోపాటు వివిధ క్షేత్రాల హిందూ సంఘాల నాయకులు పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులపై ఉద్దేశపూర్వకంగానే దాడులు జరుగుతున్నాయని ,ఈ దాడుల వెనక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా హిందువులపై జరుగుతున్న దాడులపై ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని వారు హెచ్చరించారు

# జానపద డప్పు కళాకారుడికి నివాళులర్పించిన ఎస్సీ ఫెడరేషన్



వనపర్తి జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ కి చెందిన జల్లాపురం అబ్బులయ్య గారు సోమవారం ఉదయము 10:30 నిమిషాలకు మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు. మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎస్సి ఫెడరేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె పర్వతాలు. మండల సెక్టార్ కన్వీనర్ జె ఆశన్న. పట్టణ ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ కె రవికుమార్. మరియు ఎస్సీ పెడరేషన్ సభ్యులు జె రవి, జె రాముడు, కె రమేష్, జె పెద్ద కురుమన్న, కె నాగరాజు, బి బాలరాజు. తదితరులు పాల్గొన్నారు.

# మండల వికలాంగుల కమిటీ ఎన్నిక



ఆత్మకూర్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక మండలం పరిషత్ కార్యాలయ ఆవరణంలో వనపర్తి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల నూతన వికలాంగుల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భీమా ప్రభాకర్ శెట్టి హాజరయ్యారు. నూతన కమిటీ కార్యవర్గంలో మండల కన్వీనర్ గా లక్ష్మీనారాయణ, కోర్ట్ కన్వీనర్ గా ఎండి హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ 26న చలో హైదరాబాద్ ముట్టడిస్తామని ధర్నా చౌక్ ఇందిరా పార్కులో లక్షల మందితో ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో టి. శ్రీనివాస నాయుడు,బండి సురేష్, బీసన్న లింగన్న, రమేష్, శివ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.


# అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న గోపులాపూర్ వైన్స్ ను సీజ్ చేయండి

**– జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ కి, జిల్లా ఎక్సైజ్ అధికారులకు పిర్యాదు**

జగిత్యాల: యం.ఆర్.పి. కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ పేద ప్రజలను దోచుకుంటున్న గోపులాపూర్ లోని “శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ ( జె.టి.ఎల్. 042 )” ను సీజ్ చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు, జిల్లా ఎస్పీ కి, జిల్లా ఎక్సైజ్ అధికారులకు బుగ్గారం విడిసి, ఎండిసి ల ఆధ్వర్యంలో పిర్యాదు చేశారు. ఈ సందర్భం గా బుగ్గారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడారు. ఈ వైన్స్ ద్వారా మండలంలోని 11 గ్రామాలలో గల బెల్ట్ షాప్ లకు అక్రమంగా, నాణ్యత లేని నాసిరకం – కల్తీ మధ్యంను, ఎంఆర్ పి కంటే అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించా. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇట్టి దుకాణం యొక్కమద్యం లైసెన్స్ రద్దు చేయాలని, లైసెన్స్ దారునిపై, లీజ్ కు తీసుకున్న మద్యం దలారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్టిక్కర్ పేరుతో విచ్చల విడిగా దోచుకుంటు న్నారని ఆయన ఆరోపించారు. వైన్స్ యజమానులు బెల్ట్ షాపులకు హోల్ సేల్ ధరలకు మద్యం ఇవ్వాల్సింది పోయి వారికి ఎం.ఆర్.పి. కంటే అధిక ధరలకు అనగా క్వార్టర్ సీసాకు రూ.10, బీరు కు రూ.10, హాఫ్ సీసా కు రూ.20, ఫుల్లు సీసా మద్యం కు రూ.40 చొప్పున అధిక ధరలకు మద్యం ను – స్టిక్కర్ వేసి విక్రయిస్తున్నారని తెలిపారు. బెల్ట్ షాప్ ల వారు వారి లాభం కోసం క్వార్టర్ సీసాకు రూ.20, బీరు కు రూ.20, హాఫ్ కు రూ.40, ఫుల్లు కు రూ.80 చొప్పున అధిక ధరలతో మండల వ్యాప్తంగా మద్యం ప్రియులను దోచుకోవడం జరుగుతోందన్నారు.

**మండల వ్యాప్తంగా ఇలా**: రోజుకు వేలల్లో – నెలకు లక్షలల్లో – ఏడాదికి కోట్లల్లో ఈ దోపిడీ జరుగుతోందని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంతే కాకుండా వైన్స్ యజమానులు, లీజు కు తీసుకున్న మద్యం దళారులు భారీ వాహనాలలో అధికారుల కంటే ఎక్కువ స్థాయిలో బెల్ట్ షాప్ ల వద్దకు వచ్చి ఆకస్మిక తనిఖీల పేరుతో సోదాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ సోదాల్లో ఆయా బెల్ట్ షాప్ లలో విక్రయిస్తున్న మద్యం సీసాలు మావేనా ....! కాదా....! అని నిర్ధారించుకుంటూ ఒకవేళ ఎవరి వద్దనైనా ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన మద్యం సీసాలు దొరికితే సంబంధిత అధికారులకు పట్టించి తగు చర్యలు కూడా తీసుకుంటామని బెదిరింపులకు, భయ భ్రాంతులకు, ఇతర విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బెల్టు షాప్ దారులు వాపోతున్నట్లు చుక్క గంగారెడ్డి వివరించారు. అనధికారికంగా ప్రైవేట్ వ్యక్తులు భారీ వాహనాలలో వచ్చి నిర్వహించే ఈ తనిఖీలతో ఆయా గ్రామాల ప్రజలు కూడా తీవ్ర భయాందోళనలకు గురి కావడం జరుగుతుందన్నారు. ఈ వైన్స్ ద్వారా లభించే మద్యం కు, ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన మద్యం కు నాణ్యతలో చాలా తేడా ఉంటుందని, గోపులాపూర్ వైన్స్ లో లభించే మద్యం మొత్తం కల్తీగా, నాసి రకంగా ఉంటుందని మద్యం ప్రియులు వాపోతున్నారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన నూతన డిఆర్ఓ



**వరంగల్ డిఆర్ఓగా విజయలక్ష్మి**

వరంగల్ జిల్లా, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా రెవెన్యూ అధికారిగా నియమితులైన విజయలక్ష్మి మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతకు ముందు జిడబ్ల్యూ ఎంసీలో కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన విజయలక్ష్మిను వరంగల్ ఆర్ డి ఓగా బదిలీపై నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

# బాధితునికి నాలుగు లక్షల ఎల్ఓసి కాపీ అందచేత

ఆత్మకూర్, అక్టోబర్ 29 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని నాలుగో వార్డ్ కు చెందిన కురువ భారతి అనారోగ్యంతో హైదరాబాదులో నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేనందున ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి వారి వైద్య ఖర్చుల నిమిత్తం 4 లక్షల రూపాయల ఎల్ వో సి కాపీ మంజూరు చేశారు. అట్టి ఎల్వోసీ కాపీని మంగళవారం రోజు బాధితులకు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయచూర్ పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డమీద అశోక్ సురేష్, రాజన్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచానికి మార్క్సిజమే ప్రత్యామ్నాయం

**– బీజేపీ మతోన్మాదాన్ని అడ్డుకునేది కమ్యూనిస్టులే**

**– తెలంగాణలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

కొణిజర్ల: రాబోయే రోజుల్లో సామ్రాజ్యవాద విధానాలకు స్వస్తి పలికి ప్రపంచానికి మార్క్సిజమే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్నమునగాలలో ఇల్లందుల వెంకటేశ్వర్లు నగర్, ప్రతాపనేని లక్ష్మయ్య, లింగాల భూషణం ప్రాంగణంలో నిర్వహించిన పార్టీ మండల మహాసభలో తమ్మినేని మాట్లాడారు. మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆగడాలను అడ్డుకునేది కమ్యూనిస్టులు మాత్రమేనని, వారు లేకుంటే ఈ దేశానికి భవిష్యత్ ఉండదని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి దేశంలో ఇండియా కూటమి ఏర్పాటు చేశాయని, దాంతో బీజేపీ చావుతప్పి కన్నులొట్ట పోయేలా చేసి ఇండియా కూటమి సత్తా చాటిందని తెలిపారు. దాన్ని నడిపించడంలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. పాలస్తీనా, ఇజ్రాయిల్, ఉక్రెయిన్, రష్యా దేశాల మధ్య జరుగుతున్న విధ్వంసకర యుద్ధాల వెనుక సామ్రాజ్యవాద అమెరికా హస్తం ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బీఆర్ఎస్పై వ్యతిరేకతే ప్రధాన కారణమని తెలిపారు. కేసీఆర్ అహంకారంతోనే అధికారం కోల్పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే బీఆర్ఎస్కి పట్టిన గతే పడుతుందన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. హైడ్రా, మూసీనది ప్రక్షాళన, దామగుండంలో రాడార్ స్టేషన్ నిర్మాణాలపై అఖిల పక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీపీఐ(ఎం) ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై చిన్నచిన్నగా ప్రజావ్యతిరేకత మొదలైందని, సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని నాయకులు,కార్యకర్తలకు సూచించారు.



# హాట్ టాపిక్ గా కేసీఆర్ మౌనం

హైదరాబాద్: రాజకీయ వ్యూహాల్లో కేసీఆర్ మౌనం ఓ హాట్ టాపిక్. ఉద్యమ సమయం నుంచి కూడా కేసీఆర్ ఎక్కువగా మీడియాలో కనిపించేందుకు ఇష్టపడరు. సందర్భం వచ్చినప్పుడు..తాను మాట్లాడక తప్పదనుకున్నప్పుడు మాత్రమే ఆయన మీడియా ముందుకు వస్తారు.పార్టీ క్యాడర్‌కు బలమైన సందేశం ఇవ్వాలనుకుంటే..జోష్ నింపాలనుకుంటే సమయం, సందర్భం చూసి మాట్లాడుతారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. ఇలా దాదాపు రెండు దశాబ్దాలుగా ఆయన మౌనంగా ఉన్నా వార్తే? నోరు తెరిచినా వార్తే అనేలా సాగాయి తెలంగాణా పాలిటిక్స్. పదేళ్ల అధికారం తర్వాత ప్రతిపక్షంగా బిఆర్ ఎస్ మారిన తర్వాత నుండి కేసీఆర్ సైలెంట్ అయిపోయారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొంత హడావుడి చేసినా? ఆ తర్వాత మళ్లీ మౌనం దాల్చారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నో ఇష్యూస్ ఉన్నాయి. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని బీఆర్ఎస్సే ఆరోపిస్తోంది. పైగా నాలుగు వేల పెన్షన్ అమలులోకి రాలేదు. హైడ్రా, మూసీ గొడవ అయితే రెగ్యులర్ అయిపోయింది. మరి ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి కారణం ఏంటన్న ది హాట్ టాపిక్గా మారింది. అధికార పార్టీకి టైమ్ఇస్తున్నారా..? సమయం కోసం ఎదురు చూస్తున్నారా..? కేసీఆర్మౌనం ఎందుకంటూ అధికార కాంగ్రెస్లో..ఇటు బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లలో చర్చ జరుగుతోంది.పార్లమెంట్ ఎన్నికల తర్వాత..కేటీఆర్, హరీశ్రావే పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. ప్రతీ రోజు పబ్లిక్లో ఉంటున్నారు. కానీ కేసీఆర్ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. ప్రెస్ నోట్ కూడా రిలీజ్ చేయడం లేదు. దీంతో కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి ఎప్పుడు వస్తారన్నది ఆసక్తి రేపుతోంది. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాంహౌస్ లోనే పడుకుంటున్నారని అధికార పార్టీ విమర్శలు చేస్తున్నా మౌనమే ఆయన సమాధానమవుతుంది. లేటెస్ట్ గా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బ్లాస్టింగ్ న్యూస్ ఉంటుందని.. దీపావళి లోపు ఏదో సంచలనం జరగబోతుందన్నట్లుగా స్టేట్మెంట్ ఇచ్చారు.దీనిపై కేటీఆర్ స్పందించారే తప్ప..కేసీఆర్ మౌనం వీడటం లేదు. ఎమ్మెల్యేల వలస నుంచి ఇప్పుడు పొంగులేటి వ్యాఖ్యల వరకు అధికార పార్టీ బీఆర్ఎస్ను ఇరకాటంలో పెట్టాలని ప్రయత్నం చేస్తున్నా..కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదన్న చర్చ గులాబీ పార్టీలోనూ జరుగుతోంది. అయితే వచ్చే ఎన్నికల వరకు బీఆర్ఎస్ను నడిపించేది కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరేనా అన్న డిస్కషన్ వస్తోంది. కేటీఆర్, హరీశ్రావుకే గులాబీ దళపతి పార్టీ బాధ్యతలు అప్పగించారని..వాళ్లే అంతా చూసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. తప్పదు అనుకున్నప్పుడు మాత్రవే కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఓ చర్చ జరుగుతోందిమరోవైపు కేసీఆర్ మౌనం వెనక ఉన్న కారణాలపై పొలిటికల్ ఎనలిస్టులు ఎన్నో రకాలు విశ్లేషిస్తున్నారు. కొందరు బీఆర్ఎస్ నేతలు అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలని గులాబీ బాస్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. అందుకే రాష్ట్రంలో ఎన్నో ఇష్యూస్ ఉన్నా విపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సైలెంట్గానే ఉంటున్నారని చెప్పుకొస్తున్నారు. గడువు ఇవ్వకుండా ప్రభుత్వ వైఫల్యాలను విమర్శిస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావిస్తున్నారట కేసీఆర్.మీడియా ముందు కనిపించకపోయినా ఫాంహౌస్ నుంచే పార్టీ నేతల ద్వారానే రాజకీయాలను నడిపిస్తున్నారు కేసీఆర్. సీఎం రేవంత్ రెడ్డి సహా నేతలంతా కేసీఆర్ టార్గెట్గా రెచ్చగొట్టేలా విమర్శలు చేస్తున్నా కాంగ్రెస్ నేతల ట్రాప్లో పడటం లేదు గులాబీ దళపతి. అయితే మరో మూడు నెలల్లో సార్ ఫీల్డ్లోకి దిగుతారని చర్చించుకుంటున్నారు బీఆర్ఎస్ లీడర్లు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై డిసెంబర్ 7నాటికి ఏడాది పూర్తికానుంది. ఆ తర్వాతే కేసీఆర్ ప్రజా ఉద్యమాలకు మొదలుపెడుతారని అంటున్నారు.ఓ వైపు ప్రభుత్వ తీరుపై పోరాటం చేస్తూనే.. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టే వ్యూహరచన చేస్తున్నారట కేసీఆర్. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27వరకు సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీల నియామకాన్ని పూర్తి చేసి..ఇక ప్రభుత్వ వైఫల్యాలపై కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారట. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా అమలు చేయని హామీలపై భారీ సభ నిర్వహించాలని కూడా గులాబీ పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. సెంటిమెంట్లకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే కేసీఆర్ పీడ దినాలు అయిపోయాక సంక్రాంతి తర్వాత..ప్రజాక్షేత్రంలోకి దిగాలని నిర్ణయించుకున్నారట.

# ఇంటికే ఆర్టీసీ కార్గో సర్వీసులు




నల్గొండ: మీరు హైదరాబాద్ లో ఉన్నారా.. అయితే టీజీఎస్ఆర్టీసీ కొత్త తరహా సేవలు మీ ముందుకు తెస్తోంది. ఇప్పటి వరకు ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్ అందజేస్తున్న టీజీఎస్ఆర్టీసీ, పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా మీ ఇంటికే పార్శిల్ సర్వీస్ ను డెలివరీ చేయనుంది. ఈ సేవలు కూడా రేపటి నుండే ప్రారంభం కానున్నాయి. మీ ఇంటి నుండి కాలు బయటకు పెట్టకుండా, తెలంగాణ ఆర్టీసీ సంస్థ కార్గో సర్వీస్ పరంగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది.తెలంగాణ వ్యాప్తంగా ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తూ టీజీఎస్ఆర్టీసీ విశేష ఆదరణ పొందుతోంది. ఇప్పటికే మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా, టీజీఎస్ఆర్టీసీ బస్సులను పెంచి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంది. అలాగే ఆర్టీసీ సంస్థ కార్గో సేవలను అందిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇప్పటి వరకు ఏదైనా పార్శిల్ చేస్తే, సంబంధిత వ్యక్తి కార్గో సర్వీస్ వద్దకు వెళ్లి పార్శిల్ పొందాలి. కానీ ఇప్పుడు ఆ పద్ధతికి స్వస్తి పలికేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జస్ట్ పూర్తి అడ్రస్ రాస్తే చాలు.. హైదరాబాద్ వాసుల ఇంటికే పార్శిల్స్ డెలివరీ కానున్నాయి. ఈ సర్వీస్ ను అమలు చేసేందుకు హైదరాబాద్ నగరాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా టీజీఎస్ఆర్టీసీ గుర్తించింది.టీజీఎస్ఆర్టీసీ ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకునేందుకు గాను లాజిస్టిక్స్ కార్గో సేవలను మరింతగా విస్తరిస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ లో వేగవంతమైన సేవలను అందించేందుకు హోం డెలివరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. హైదరాబాద్ లోని 31 ప్రాంతాల నుండి హోం డెలివరీ సేవలు అందుబాటులో ఉంటాయని, టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ సెంటర్స్ నుంచి హైదరాబాద్ లో ఎక్కడికైనా హోం డెలివరీ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో ఇంటి నుంచి ఇంటి వరకు సేవలు అందించేలా లాజిస్టిక్స్ విభాగాన్ని టీజీఎస్ఆర్టీసీ అభివృద్ధి చేస్తోందని, ప్రజలందరూ హోం డెలివరీ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని, వినియోగదారులను మంత్రి కోరారు.టీజీఎస్ఆర్టీసీ ప్రవేశపెట్టనున్న కార్గో హోమ్ డెలివరీ సేవలకు సంబంధించి చెల్లించాల్సిన ధరలను కూడా మంత్రి పొన్నం ప్రకటించారు. 0 నుంచి 1 కేజీ పార్శిల్‌కు రూ.50, 1.01నుంచి 5 కేజీలకు రూ.60, 5.01 నుంచి 10 కేజీలకు రూ.65, 10.1 నుంచి 20 కేజీలకు రూ.70, 20.1 నుంచి 30 కేజీలకు రూ.75, 30.1 కేజీలు దాటితే.. స్లాబ్ ల ఆధారంగా ధరలు ఉంటాయన్నారు. హైదరాబాద్ ను పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసుకొని, ప్రారంభిస్తున్న టీజీఎస్ఆర్టీసీ హోమ్ డెలివరీ సర్వీసులను ఆదరించాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు. మరెందుకు ఆలస్యం.. గడప దాటకుండా మీ చెంతకు పార్శిల్ వచ్చే అవకాశాన్ని మిస్ చేసుకోకండి సుమా!

# పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల: జిల్లా కేంద్రంలో ఉత్సాహభరితంగా కొనసాగిన 2కె రన్ ఉత్సాహకంగా పాల్గొన్న పోలీస్ అధికారులు,సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు,వాకర్స్. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం బతుకమ్మ ఘాట్ నుండి గాంధీ,అంబేద్కర్ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమలు చెపడుతున్నామని,అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని, ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని చెప్పారు.ప్రతీ ఒక్కరి ఆరోగ్య రక్షణకు వ్యాయామం చేయడం ముఖ్యమని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండడానికి వాకింగ్, వ్యాయామం,యోగ ప్రతి నిత్యం చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు.యువత చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు.అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన 2కె రన్ లో ప్రజలు, విద్యార్థులు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. 2కె రన్ లో అందరితో పాటుగా పాల్గొని పూర్తి చేసిన ఇద్దరు మహిళలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి అందరూ ఆదర్శంగా తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ లు కృష్ణ, వెంకటేశ్వర్లు, ఆర్ఐ లు యాదగిరి, రమేష్, ఎస్సై లు,పోలీస్ సిబ్బంది, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, పాలిటెక్నిక్ విద్యార్థులు, పట్టణ యువత వాకర్స్ పాల్గొన్నారు.

# సిటీ మొత్తం మెట్రో పరుగులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రాజధాని లో ఇప్పటికే మెట్రో రైళ్లు, ప్రజా రవాణా వ్యవస్థలో కీలకంగా వ్యవహరిస్తున్నాయి. ఉదయం నుండి రాత్రి వరకు ఒక్క క్షణం తీరిక లేకుండా, మెట్రో రైళ్లు నిరంతరం హైదరాబాద్ సిటీలో చక్కర్లు కొడుతూనే ఉంటాయి. విద్యార్థులు, పలు ప్రైవేట్ జాబ్‌లలో రాణించేవారికి మెట్రో రైలు సదుపాయం వరమని చెప్పవచ్చు. అటువంటి మెట్రో వ్యవస్థను హైదరాబాద్ నగరంలో మరింత విస్తృత పరిచేందుకు తెలంగాణ కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరికిందంటే అది మెట్రో రైలు వ్యవస్థతో నే. ప్రతి రోజూ లక్షల మంది ప్రయాణీకులు మెట్రో రైలులో ప్రయాణం సాగిస్తున్నారంటే, నగరవాసులు ఈ సదుపాయాన్ని ఏ మేరకు సద్వినియోగం చేసుకుంటున్నారో చెప్పవచ్చు. అందుకే కాబోలు మెట్రో రైళ్ల వ్యవస్థను మరింత విస్తృత పరిచేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మూడు లైన్ల ఆధారంగా రవాణా వ్యవస్థలో విస్తృత సేవలు అందిస్తున్న మెట్రో.. ఇక మున్ముందు నగరంలోని అన్ని మూలలకు విస్తరించనుంది. ఈ మేరకు కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రులు ప్రకటించారు. సుదీర్ఘంగా సాగిన కేబినెట్ మీటింగ్లో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై సీఎం చర్చించారు. రెండో దశ విస్తరణకు సంబంధించి డీపీఆర్ కు కేబినెట్ భేటీలో ఆమోదం లభించింది.ఇక మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి మొత్తం 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మించాలన్న ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలుపగా, నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాగోల్ నుండి శంషాబాద్, రాయదుర్గం నుండి కోకాపేట్, ఎంజీబీఎస్ నుండి చాంద్రాయణగుట్ట, మియాపూర్ నుండి పటాన్ చెరువు, ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ఇలా మొత్తము 76.4 కిలోమీటర్ల మేరకు మెట్రో రవాణా వ్యవస్థను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతే కాదు ఈ ప్రాజెక్టు కోసం రూ.24,269 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి డీపీఆర్ ను కేంద్రానికి పంపించేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకో వడం శుభపరిణామం.కేబినెట్ భేటీలో తీసుకున్న ఈ నిర్ణయంతో హైదరాబాద్ నగరవాసుల మెట్రో పూర్తి కల నెరవేరుతుందని చెప్పవచ్చు. కేంద్రం నుండి ఆమోదం రాగానే, ఇక చకచకా మెట్రో రైలు రెండో దశ పనులు ప్రారంభం కానున్నాయని చెప్పవచ్చు.

# పశుగణనకు రైతులు సహకరించాలి

సిద్దిపేట: పశువుల సమగ్ర సమాచారం అందించి పశుగణన రంగ పథకాల రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి రైతులకు పిలుపునిచ్చారు.. కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో 21వ అఖిల భారత పశుగణన తెలంగాణ పోస్టర్ ను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు 4 నెలలు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు ఇంటింటికి తిరిగి పశువుల వివరాలను సేకరిస్తారని ఈ సేకరణలో పశువులతో పాటు గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, కోళ్ల వివరాలను కూడా సేకరిస్తారని అన్నారు. పశుగణన పూర్తయిన తర్వాత వాటి సంఖ్య ఆధారంగా వ్యాక్సిన్లు, సబ్సిడీ దాన మరియు ఇతర పథకాల రూపకల్పన ప్రభుత్వానికి సులభంగా అవుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు వారికి వద్దకు వచ్చే పశుగణన అధికారులకు వారి వద్ద గల పశువుల వివరాలను సంపూర్ణంగా అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్.జగత్ కుమార్ రెడ్డి, పశువర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలి

## – కౌలు రైతులను ఆదుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి



చిట్యాల: సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, పంటకు మద్దతు ధర కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో రైతులు నిల్వ చేసిన పత్తిని మల్లు లక్ష్మి, నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక.. దళారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంటలో తేమ శాతం ఎక్కువగా ఉన్నదని, నల్ల మచ్చలు ఉన్నాయనే సాకులతో సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో కొనకపోవడం వల్ల దళారీలను ప్రోత్సహించినట్టుగా ఉందన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో కూడా క్వింటాకు రూ.7521 ధర కల్పిస్తున్నారని, అలా కాకుండా కనీసం క్వింటాకు రూ.10వేలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో కాటన్ కంపెనీల యాజమాన్యం, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించి, సకాలంలో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తలేరని రైతులు వాపోతున్నారని, కలెక్టర్ స్పందించి రైతులకు సహకరించాలని కోరారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. పత్తి సాగులో పెట్టిన పెట్టుబడులు కూడా రాక కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, మాజీ జెడ్పీటీసీ పామ నుగుళ్ళ అచ్చాలు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, నాయకులు అరూరి శ్రీను, మండల అధ్యక్షులు లడే రాములు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వర్సెస్ పోలీస్

నల్గొండ: కొండాపూర్ 8వ బెటాలియన్ ఎదుట పోలీసు కానిస్టేబుళ్ల ఆందోళన. డిచ్ పల్లి వద్ద రోడ్డుమీదికి వచ్చిన బెటాలియన్ కుటుంబ సభ్యులు. మామునూరులో నిరసన వ్యక్తం చేస్తున్న బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు.. ఇవి రెండు రోజులుగా మీడియాలో ప్రముఖంగా కనిపిస్తున్న, వినిపిస్తున్న వార్తలు.ఇక శనివారమైతే నల్గొండ జిల్లాలోని అనపర్తి బెటాలియన్ లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం వివాదానికి కారణమైంది. నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబును అరెస్టు చేయాలని కానిస్టేబుల్ నిరసనకు దిగడం సంచలనాన్ని కలిగించింది. "శాంతియుతంగా మేము నిరసన తెలుపుతున్నాం. మా కుటుంబ సభ్యుల మీద అసభ్యకరంగా మాట్లాడారు. నోటికి వచ్చినట్టు తిట్టారు. వెంటనే సైదాబాబును సస్పెండ్ చేయాలని" కానిస్టేబుల్ డిమాండ్ చేశారు. అయితే ఆ సమయంలో సైదాబాబు వద్దకు కానిస్టేబుళ్లు రావడంతో బెటాలియన్ అధికారులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆ తర్వాత వారందరినీ అక్కడి నుంచి పంపించారు.. ఇలాంటి సంఘటనలు గత రెండు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న నేపథ్యంలో చర్చ మొదలైంది. రాష్ట్రంలోని వివిధ బెటాలియన్లలో పనిచేస్తున్న కానిస్టేబుళ్ల కుటుంబాలు "వి వాంట్ ఏక్ పోలీస్" డిమాండ్ చేస్తున్నాయి. గౌరప్రథమైన పోలీసు ఉద్యోగంలో ఉన్నవారు కూలీలుగా మారుతున్నారని.. వారితో అధికారులు వెట్టిచాకిరి చేస్తున్నారని కానిస్టేబుళ్ల భార్యలు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిరిసిల్ల, డిచ్ పల్లి, మామునూరు, కొండాపూర్ వంటి ప్రాంతాలలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏక్ స్టేట్ ? ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగానే తెలంగాణ రాష్ట్రంలోనూ ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని.. తమ భర్తలకు వెట్టి చాకిరి నుంచి మృతి కల్పించాలని కోరుతున్నారు. వాస్తవానికి పోలీసులుంటే క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటారు. అలాంటి పోలీసులు ఆందోళనకు దిగడం నివ్వెర పరుస్తోంది. పోలీసుల్లో ఎన్నో విభాగాలు ఉంటాయి. అందులో బెటాలియన్ అనేది ప్రత్యేకంగా ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నక్సలైట్ల ఏరివేత లక్ష్యంగా బెటాలియన్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. అయితే తెలంగాణలో నక్సల్స్ సమస్య తగ్గిపోయిన తర్వాత బెటాలియన్ వ్యవస్థ ఒకప్పటిలాగా చురుకుగా పనిచేయడం లేదు. దీంతో వారిని వివిధ విధుల కోసం ప్రభుత్వం ఉపయోగిస్తోంది. అయితే పోలీసుల్లో మిగతా వారి కంటే ఎక్కువగా బెటాలియన్ విభాగంలో పనిచేసే వారికి జీతభత్యాలు అందేది బహిరంగ రహస్యమే. ఈ బెటాలియన్లో గ్రేహౌండ్స్ అనే విభాగానికి ఎక్కువగా చెల్లింపులు చేస్తారు. వీరికి ప్రత్యేకంగా భత్యాలు లభిస్తాయి.అయితే బెటాలియన్ లో పనిచేసే వారిని తరచూ వివిధ పోలీస్ స్టేషన్లు తిప్పడం.. సరిగ్గా సెలవులు ఇవ్వకపోవడం.. బెటాలియన్ లో జరిగే పనులు కూడా వారి ద్వారా చేయించడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళనకు కారణమ వుతోంది. ఇటీవల కొన్ని బెటాలియన్ల పరిధిలో చావు డప్పులు కూడా కానిస్టేబుళ్లు చేయడంతో వారి కుటుంబ సభ్యుల్లో ఆగ్రహం తారస్థాయికి చేరింది. అందువల్లేవారు నిరసనకు దిగారు. ఏక్ స్టేట్ ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో ఉన్న పోలీసు విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరుతున్నారు. అయితే గత కొద్దిరోజులుగా బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు చేస్తున్న ఆందోళనలు తీవ్ర రూపు దాల్చాయి. వీటిని సహజంగానే ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి అనుకూల మీడియా ప్రధానంగా చూపిస్తోంది. దీంతో ఈ సమస్య ఒకసారిగా తీవ్రతను దాల్చుకుంది. మరోవైపు కానిస్టేబుళ్లు, వారి కుటుంబ సభ్యులు చేస్తున్న ఆందోళనలను నియంత్రించడానికి ఇతర పోలీసులు రంగంలోకి దిగాల్సి వస్తుంది. ఫలితంగా పోలీసు వర్సెస్ పోలీస్ అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది.. ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కార మార్గంగా ప్రభుత్వం కానిస్టేబుళ్ళ బదిలీలను నిలిపివేసింది. సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని డిజిపి ప్రకటించారు.

**బెటాలియన్ పోలీసుల ఆందోళన ఎందుకు**

ఏక్ పోలీస్.. అసలు నిబంధనలు ఏం చెబుతున్నాయో పరిశీలిస్తే.. తెలంగాణలో మొత్తం 13 బెటాలియన్లు ఉన్నాయి. వాటిలో అధికారులు, సిబ్బంది కలిసి ఒక్కో బెటాలియన్‌లో వెయ్యి మంది వరకు ఉంటారు. సాధారణంగా పోలీస్ శాఖలో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు(ఏఆర్), స్పెషల్ పోలీసు విభాగాలు ఉంటాయి. నేర విచారణ, శాంతిభద్రతల పర్యవేక్షణ, నేర విచారణ, నేరాల నిరోధం, నేరస్తులను గుర్తించడం వంటి విధుల్లో సివిల్ పోలీసులు పనిచేస్తారు. ఇక బందోబస్తు విధులు నిర్వహించేది ఆర్మ్‌డ్ పోలీసులు. టీజీఎస్పీ పోలీసు సిబ్బంది శాంతిభద్రతల విధులు నిర్వహిస్తుంటారు. ఐదేళ్లు ఏఆర్‌లో పనిచేసిన తర్వాత తమను సివిల్‌లోకి మార్చాలని పోలీసులు కోరుతున్నారు. అయితే ఇందుకు రాష్ట్ర సర్వీస్ నిబంధనలు అంగీకరించవు. ఇక సెలవుల విషయంలో కూడా ఏఆర్ పోలీసుల కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. సివిల్ పోలీసులకు వారానికి ఒక రోజు సెలవు ఇస్తుండగా, ఏఆర్ పోలీసులకు మాత్రం మూడు వారాలకు ఒక రోజు సెలవు ఇస్తున్నారు. తాజాగా ప్రభుత్వం ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తున్న బెటాలియన్ పోలీసులకు ఇప్పుడు సెలవులు కూడా రద్దు చేయడంపై వారి కుటుంబాలు రోడ్డెక్కుతున్నాయి. ఉద్యోగులు ఎవరికీ లేని విధంగా టీజీఎస్పీ సిబ్బందికి సరెండర్ లీవులు, అడిషనల్ సరెండర్ లీవులు మంజూరు చేశారు. పండుగలు, సెలవుల సందర్భాల్లో టీజీఎస్పీ సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉండడంతో వీరికి ప్రత్యేక సెలవులు ఉంటాయి. ఇక వేతనాలు, భత్యాలు, ఇతర రాష్ట్రాల పోలీస్ సిబ్బందితో పోలిస్తే అధికంగా ఉన్నాయి. భద్రత, ఆరోగ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు.యూనిఫాం ధరించే పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. కానీ, బెటాలియన్ పోలీసులు కొందరు ఆందోళనతో ఆ శాఖకు మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. అన్నిరకాలుగా మిగతా పోలీసులకన్నా ప్రత్యేక సదుపాయాలు ఉన్నా.. సెలవుల విషయంలో పోలీస్ కుటుంబాలు రోడ్డెక్కడం వెనుక పోలీసులు ఉన్నారని ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలోనే చర్యలకు ఉపక్రమించింది. 116 మంది బెటాలియన్ పోలీసులను విధుల నుంచి తప్పించింది.

# మట్టి తో చేసిన దీపాంతలు వాడండి

## – మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దీపావళి పండగ శుభాకాంక్షలు తెలియజేసారు. దీపావళి సందర్భంగా దీపాలు వెలిగించేటప్పుడు మట్టి తో తయారు చేసిన దీపాంతలు వాడాలని విజ్ఞప్తి చేస్తున్నా. పర్యావరణానికి ,ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.. కుల వృత్తులను రక్షించినట్టు ఉంటుంది. బలహీన వర్గాల శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.

# రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల: రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెగడపెల్లి మండలంలోని కీచులటపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని, మరియు నూతనంగా నిర్మించనున్న రోడ్డుకు సంబందించిన రహదారినికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులు, మండల నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం బతికపల్లి గ్రామంలో నూతంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు,మండల నాయకులతో కలిసి విప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలన్నారు. అలాగే పెగడపెల్లి మండలంలోని కీచులాట పల్లి నుండి మల్లాపూర్ జాతీయ రహదారి వరకు నూతన రోడ్డు నిర్మాణం కొరకు 8.కోట్ల 26 లక్షల రూపాయలు మరియు ఎడుమోటల పల్లి నుండి పేగడ పెల్లి వరకు నూతన రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల రూపాయలను సి.ఆర్.ఆర్ గ్రాంట్ కింద ప్రభుత్వం విడుదల నిధులను విడుదల చేయడం జరిగిందనీ,మొత్తంగా మండలానికి 10 కోట్ల రూపాయలకు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు కూడా రోడ్డు పనుల విషయంలో స్వచ్ఛందంగా సహకరించాలని, ఇట్టి నిధులకు అదనంగా మరికొన్ని నిధులు అవసరం ఉన్న అధికారులు నా దృష్టికి తీసుకురావాలని అదనంగా కూడా నిధులను మంజూరు చేయించే బాధ్యత తనదని ఈ సంధర్భంగా విప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవ్ పార్టీలో అడ్డంగా బుక్కైనట్టేనా

హైదరాబాద్: జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీకి సంబంధించి పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. ఎఫ్ఐఆర్ ద్వారా ఉదయం నుండి డ్రగ్స్ వినియోగంపై అనుమానాలు ఉండగా, తాజాగా ఎఫ్ఐఆర్ లో తెలిపిన అంశాల ఆధారంగా డ్రగ్స్ వాడినట్లు పోలీసులు ధృవీకరించినట్లైంది.జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీ కేసు అంతు తేల్చేందుకు పోలీసులు పక్కా వ్యూహంతో అడుగులు వేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో రేవ్ పార్టీలో పాల్గొన్న ఏ ఒక్కరిని వదిలి పెట్టకూడదన్న లక్ష్యంతో దర్యాప్తును ఎస్ఓటి పోలీసులు వేగవంతం చేశారు. ఇక పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రేవ్ పార్టీకి సంబంధించిన ఎన్నో విషయాలు వెల్లడయ్యాయి. ఎఫ్ఐఆర్ ఆధారంగా.. నిన్న రాత్రి జన్వాడలోని తన ఫామ్ హౌస్ లో దీపావళి పార్టీ ఇస్తున్నట్లు రాజ్ పాకాల తన సన్నిహితులకు సమాచారం అందించారు. సుమారు రాత్రి 8.30 గంటల సమయంలో అందరూ ఫామ్ హౌస్ వద్దకు చేరుకున్నారు. అదే క్రమంలో రాజ్ పాకాల కంపెనీలకు సీఈఓ వ్యవహరిస్తున్న విజయ్ మద్దూరి కూడా అక్కడికి చేరుకున్నారు. కొద్ది నిమిషాల్లోనే పార్టీ ప్రారంభం కాగా, ఎస్ఓటీ పోలీసులకు వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు, స్నిఫర్ డాగ్స్ తో రాత్రి 11 గంటల సమయంలో దాడి చేశారు.తనకు సన్నిహితుడు, కంపెనీలకు సీఈవోగా వ్యవహరిస్తున్న విజయ్ మద్దూరిని రేవ్ పార్టీకి ఆహ్వానించిన రాజ్ పాకాల, స్వయంగా విజయ్ కు కొకైన్ అందించినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. పోలీసుల తనిఖీ సమయంలో విజయ్ మద్దూరి అనుమానితంగా ఉన్న నేపథ్యంలో, తమ వద్ద గల డ్రగ్స్ డిటెక్టివ్ టెస్ట్ కిట్ ఆధారంగా అక్కడే పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలు పాజిటివ్ వచ్చిన సందర్భంగా పోలీసులు, విజయ్ మద్దూరిని అదుపులోకి తీసుకున్నారు. రేవ్ పార్టీకి సంబంధించిన అన్ని అంశాల గురించి విజయ్ మద్దూరిని పోలీసులు విచారిస్తున్నారు. ఉదయం నుండి డ్రగ్స్ తీసుకున్నారా లేదా.. అనే ప్రశ్నలకు ఎఫ్ఐఆర్ లో పోలీసులు నమోదు చేసిన అంశాల ఆధారంగా సమాధానం ఇచ్చినట్లైంది. ఇంతకు కొకైన్, రాజ్ పాకాలకు ఎక్కడి నుండి చేరింది? దీని వెనక ఉన్న ముఠా ఎవరు? ఎన్నేళ్ల నుండి డ్రగ్స్ సరఫరా అవుతుందనే విషయాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా ఎ2గా రాజ్ పాకాలపై కేసు నమోదు చేసిన పోలీసులు, తమ అదుపులో ఉన్న మహిళలకు డ్రగ్స్ డిటెక్టివ్ టెస్ట్ లు నిర్వహించేందుకు ప్రయత్నించగా, వారు నిరాకరిస్తున్నట్లు సమాచారం. ఎలాగైనా అందరికీ డ్రగ్స్ డిటెక్టివ్ పరీక్షలు నిర్వహించేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు.

# వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి ఫిజికల్ ఫిట్నెస్

- ఆరోగ్య పరిరక్షణ గురించి వీక్లీ పెరేడ్
- విధినిర్వహణ ఎంత ముఖ్యమో ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం.
- ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్

సిద్దిపేట: సిద్దిపేట పెద్ద కోడూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శన ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమన్నా ఉంటే పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని. చెడు అలవాట్లకు లోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావల న్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. మరియు రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామా న్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. మరియు సమయం దొరికినప్పుడు భార్యా పిల్లలతో ఉల్లాసంగా గడపాలని సూచించారు. మరియు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. సర్వేసుకు సంబంధించిన మరియు వ్యక్తిగతంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, విష్ణుప్రసాద్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్ మరియు ఎస్ఐలు ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పాస్ పుస్తకాలతో దందా...

వరంగల్: వాళ్లు మహా మాయగాళ్ళు.. చదివింది ఏడో తరగతి కానీ చేసిన పని రాష్ట్రాన్ని షేక్ చేసింది.. నకిలీ అటవీ హక్కు పత్రాలు ముద్రించి అటవీ భూములకు ఎసరు పెట్టారు.. అంతేకాదు వాటిని బ్యాంక్ లో తనఖాపెట్టి లక్షలాది రూపాయల రుణాలు పొందారు. వరంగల్ కేంద్రంగా సాగిన ఆ నకిలీ అటవీ హక్కు పత్రాల హైటెక్ రాకెట్ ఇప్పుడు రెవెన్యూ, అటవీశాఖను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దశాబ్దాల తరబడి రగులుతున్న పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపడం కోసం ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తుంటే.. ఈ కేటుగాళ్లు మరో కొత్త సమస్యగా మారారు. ఏకంగా నకిలీ అటవీ హక్కు పత్రాలు సృష్టించి బ్యాంకులకు కన్నమేశారు.. వందలాది ఎకరాల అటవీ భూములకు ఎసరు పెట్టారు. వరంగల్ జిల్లా నర్సంపేట కేంద్రంగా జరిగిన ఈ దందా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని షేక్ చేస్తోంది. ములుగు జిల్లాలో అటవీశాఖ అధికారులు ఈ హైటెక్ రాకెట్ ను గుట్టురట్టు చేశారు. నకిలీ అటవీ హక్కు పత్రాలు ముద్రించిన ఈ ముఠా కలెక్టర్ సంతకంతో సహా ఆఈూ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సంతకాలు ఫోర్జరీ చేశారు.హక్కు పత్రాలపై ముద్రించే హాలోగ్రామ్ తో సహా, లబ్ధిదారుని డేటా క్యూ ఆర్ కోడ్ కూడా నకిలీవే క్రియేట్ చేసి నకిలీ హక్కుపత్రాలు తయారుచేశారు. ఈ నకిలీ హక్కు పత్రాలతో ఏకంగా బ్యాంకులను బురిడీ కొట్టించారు. ములుగులో బ్యాంక్ ఇప్పటి కే తొమ్మిది మంది బ్యాంక్ రుణాలు కూడా పొందారు. నకిలీ అటవీ హక్కు పత్రాల బాగోతం ములుగు ఫారెస్ట్ అధికారుల దృష్టికి రావడంతో తీగలాగితే డొంక కదిలింది. నర్సంపేట కేంద్రంగా ఈ నకిలీ హక్కుపత్రా ల దందా జరిగినట్లు గుర్తించారు. ఒక్కో పాస్ బుక్ కు 25 వేల నుండి లక్ష రూపాయల వరకు తీసుకున్నారని అటవీశాఖ అధికారులు గుర్తించారు. బద్రునాయక్ అనే ప్రధాన పాత్రదారునితో పాటు ఐదుగురి ని అరెస్ట్ చేశారు. అరెస్టుచేసిన అటవీశాఖ అధికారులు తెర వెనుక సూత్రధారులు పాత్రధారుల గుట్టు లాగుతున్నారు. మరో ఆరుగురు అసలు ముఠా ఉన్నట్లు గుర్తించారు. వారంతా ప్రస్తుతం పరారీలో ఉన్నారు.ఇప్పటికే భారీ ఎత్తున నకిలీ పాస్ బుక్స్ గుర్తించారు. వాటిలో కొన్ని స్వాధీనం చేసుకున్నారు. ములుగు, మహబూబాబాద్, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఈ నకిలీ పాస్ బుక్స్ చెలామణి చేసినట్లు గుర్తించారు. అసలు ఈ హైటెక్ రాకెట్ ఎలా వెలుగులోకి వచ్చింది..? బ్యాంకు లను ఎలా మోసం చేశారో మరింత లోతుగా విచారణ జరుపు తున్నారు.అయితే గత ప్రభుత్వ హయాంలో ఒక లక్ష 51 వేల మంది పోడు రైతులకు హక్కు పత్రాలు జారీ చేసింది. మొదట షెడ్యూల్ ట్రైబల్స్ కు మాత్రమే హక్కు పత్రాలు జారీ చేసింది. ఇదే అదునుగా భావించిన ఈ కేటుగాళు నకిలీ హక్కుపత్రాలు సృష్టించి దర్జాగా అటవీ భూములు స్వాహ చేసే ప్రయత్నం చేశారు. గిరిజనులే కాదు.. గిరిజనేతరుల పేరుతో కూడా ఈ నకిలీ హక్కు పత్రాలు తయారు చేసే సంతలో సరుకులా అమ్మారు..ఏడో తరగతి చదివిన భద్రునాయక్ ఈ దందాకు ప్రధాన సూత్రదారి పాత్రదారి కావడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యికి పైగా నకిలీ హక్కు పత్రాలు చెలామణి అవుతున్నట్లు సమాచారం. ఈ నకిలీ హక్కుపత్రాల దందా మంత్రి సీతక్క దృష్టికి రావడంతో మంత్రి సీరియస్ అయ్యారు. ఈ ముఠా పై కఠిన చర్యలు తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్లు, ను ఆదేశించారు.

# మళ్లీ పంటల బీమా ప్రయివేటు కంపెనీలకేనా?

- వేల కోట్ల ప్రీమియం జమ చేస్తే క్లెయిమ్స్‌లో కొర్రీలు
- పంట నష్టాన్ని చెల్లించని కంపెనీలు
- బీమా కంపెనీల పెట్టుబడిలేని వ్యాపారం
- కండిషన్స్‌తో కాసుల వర్షం




హైదరాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని రూపొందించే క్రమంలో పెట్టిన కండిషన్స్ బీమా కంపెనీలకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. పైసా పెట్టుబడి లేకుండానే కంపెనీల వ్యాపారాలు కోట్లకు పడగలెత్తు తున్నాయి. ప్రభుత్వాలు, రైతులు కంపెనీలకు వేల కోట్ల ప్రీమియం చెల్లిస్తున్నారు. కానీ కంపెనీలేమో రైతులకు క్లెయిమ్స్ ఎంగిలి మెతుకుల్లా విధిలిస్తు న్నాయి. ఇదే విషయాన్ని కాగ్ కూడా వెల్లడిం చింది. 2016 వానాకాలం సీజన్‌కు రూ.9041 కోట్ల ప్రీమియాన్ని కంపెనీలకు చెల్లిస్తే అందులో క్లెయిమ్స్ రూ 570 కోట్లు మాత్రమే. మరి మిగతా డబ్బు ఎక్కడికెల్లిందని ప్రశ్నించింది. చెల్లించిన ప్రీమియం ఒక సీజన్‌కు మాత్రమే. మరో సీజన్‌కు మళ్లీ ప్రీమియాన్ని చెల్లించాల్సిందే. ఈ నిబంధనతో ఇన్సూరెన్స్ కంపెనీల వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్థిల్లుతున్నది. ఆరుగాలం కష్టపడే రైతులకు మాత్రం కన్నీళ్లే మిగులుతున్నాయి.

**పర్సెంటేజ్ కోట్ చేయడంలోనే దోపిడీ**

వారం రోజుల్లో ప్రభుత్వం పంటల బీమా కోసం టెండర్లను పిలువబో తున్నది. ఆరు సీజన్లకు కలిపి నోటిఫికేషన్ రావాలి. కానీ ఈసారి మూడు సీజన్లకు మాత్రమే టెండర్లు పిలుస్తున్నారు. ఆ తర్వాత సీజన్లకు మరో నోటిఫికేషన్ రాబోతున్నది. ప్రీమియం కోసం ఆయా కంపెనీలు 25 శాతం నుంచి 35 శాతం తమ టెండర్ ఫామ్‌లో కోట్ చేయబోతు న్నట్టు తెలిసింది. ఈసారి హెక్టారుకు (2.5 ఎకరాలు) 25శాతం చొప్పున దాదాపు రూ. 37500 ప్రీమియం వసూలు చేస్తాయి. అది క్లెయిమ్స్‌కు వచ్చే సరికి పదివేలు కూడా ఉండదని చెబుతున్నారు. ఈ రకంగా ప్రజాధనం వృధా అవుతు న్నదని ఆందోళన వ్యక్తమవుతున్నది. వర్షాధార పంట పత్తికి సంబంధించి నిరంతరం పదిహేను రోజులు వర్షంపడితే ఆ పంటకు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. కానీ పదిహేను రోజుల్లో 14 రోజులు పడి ఒక రోజు వర్షం పడకపోయి నా ఇన్సూరెన్స్ వర్తించదు. దీని ప్రకారం పత్తి పంట దెబ్బతిన్నా.. బూడిద తెగులువచ్చినా, పూత రాలిపోయినా, కాడ ఎర్రబడి మొక్కలు పడిపోతున్నా రైతులకు చిల్లిగవ్వ కూడా రాదు. అందువల్ల.. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమాను ప్రయివేటు కంపెనీలకు అప్పగించడం వల్ల ఒరిగేదేముందని రైతులు ప్రశ్నిస్తున్నారు. జూన్ నుంచి వర్షాకాలం మొదలవుతుంది. కానీ వాతావరణ మార్పుల కారణంగా జూలై 15 నుంచి ఆగస్టు 15 మధ్యలో వానలు పడి సీజన్ ప్రారంభమవు తుంది. ఈ కాలానికి బీమా పథకం వర్తించదు. ఇలాంటి షరతులతో రైతులకు బీమా వర్తించకుండా అసలుకే మోసం వస్తుంది. గతంలో రైతులు కూడా తమ వాటా చెల్లించడం వల్ల కంపెనీలు తక్కువగా కోట్ చేసేవి. కానీ ఈసారి ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించడంతో రెండు శాతం నుంచి ఐదు శాతానికి పెంచి కోట్ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. క్రాప్ బుకింగ్ కీలకంగా మారనుంది. వ్యవసాయ విస్తరణాధికారులు ఏ పంటను డిజిటల్ క్రాఫ్ సర్వే చేస్తారో దానికి మాత్రమే బీమా ఇచ్చేలా నిబంధనలు రూపొందిస్తున్నట్టు తెలిసింది. ఏదైనా కారణం చేత క్రాప్ బుకింగ్ కాకపోతే పంటలు నీట కొట్టుకుపోయినా బీమా వర్తించే అవకాశంలేదు. ఇదిలా ఉండగా బ్యాంకుల్లో రుణం తీసుకున్న వారికే ఈ పంటల బీమా వర్తిస్తున్నది. రుణం పొందని రైతులకు, కౌలు రైతులకు వర్తించడం లేదు. కౌలు రైతులకు అసలు గుర్తింపే లేదు. ఆ రైతులు లెక్కలోకే రారు. అదే సమయంలో లెక్కలోకి వస్తున్న రైతులకు మాత్రం బీమా ఎంత వరకు అందుతుందన్నది కూడా ప్రశ్నే.

# అయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం

## పాల్గోన్న కలెక్టర్

సిద్దిపేట: ఆయిల్ పామ్ సాగు వ్యవసాయ, ఉద్యాన మరియు ఆయిల్ సాగుపై అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని పంట సాగు పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు రైతుల గుర్తింపు, మొక్కలు నాటడం, ఎరువుల యాజమాన్యం, వ్యాధి తెగుళ్ల నివారణ, అంతర్ పంట సాగు మరియు పంటకోత పద్దతులపై అధికారులకు జిల్లా కలెక్టర్ మనుచౌదరి దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వం ద్వారా వారికి కల్పిస్తున్న సబ్సిడీ మరియు డిఆర్డిఓ ద్వారా అందించే ప్రోత్సాహం గురించి సంపూర్ణ సమాచారాన్ని మొదటగా అధికారులు అవగతం చేసుకోవాలని, అనంతరం రైతు సాగు సమస్యలను పరిష్కరించడం తో పాటు అభివృద్ధి దిశగా కృషి చేయాలన్నారు. ఇకపై ప్రతి నెల మండలంలోని వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్ సిబ్బంది సమిష్టిగా షెడ్యూల్ ను రూపొందించుకొని దాని ప్రకారం రైతుల వద్దకు వెళ్లడం, ఆయిల్ పామ్ సాగుకు వారిని ప్రోత్సహించడం, రైతువేదికలలో అవగాహన సదస్సులను నిర్వహించడం వంటి కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు. సాగులో రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను గురించి వారిద్వారా తెలుసుకోని ఎప్పటికప్పుడు వాటిని మీ రికార్డులలో నమోదు చేసుకొని పై అధికారులకు పంపించాలని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన మరియు ఆయిల్ ఫెడ్ శాఖల మండల అధికారులు సమన్వయంతో మండలాల్లో పర్యటించాలని, జిల్లాలోని ప్రతి నియోజక వర్గం వారీగా జిల్లా స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పై రాష్ట్ర మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, వారి ఆలోచనలకు తగ్గట్టుగా అధికారులు కృషి చేయడం మాత్రమే కాకుండా బయట జిల్లాల నుండి ఆయిల్ పామ్ సాగు గురించి తెలుసుకోవడానికి మన జిల్లాకు వచ్చేలా సాగు అభివృద్ధిని ఆచరణలో సాధించి చూపించాలని ఆకాంక్షించారు. ప్రగతిని సాదించడంలో అధికారులు ఖచ్చితంగా ఉండాలని, ఎవరైన నిర్లక్ష్యంగా వ్యవహరిచినట్లు గుర్తించినట్లయితె వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఆయిల్ పామ్ తో పాటు అంతర్ పంట సాగు కూడా జరిగేలా చూడాలని వాటికి సంబంధించిన నివేధికను ప్రతి నెల పంపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చివరగా ప్రతి మండలం వారిగా టార్గెట్, అచ్చివ్ మెంట్, సాదించాల్సిన ప్రగతికి కావాల్సిన సమయం తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాబివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, వ్యవసాయ శాస్త్రవేత్త సుబ్బారావు, వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ధరలు బాగా పెరిగిపోతున్నాయ్

న్యూఢిల్లీ: దేశంలో ప్రతిరోజూ పెరుగుతున్న ధరల ధాటికి సామాన్యులు, పేదవారు, కష్టజీవులు విలవిల్లాడుతున్నారు. తక్కువ ఆదాయం ఒకవైపు.. నిత్యం పెరిగిపోతున్న ధరలు మరోవైపు. రెండింటి మధ్య సామాన్య ప్రజల బతుకులు నలిగిపోతున్నాయి. ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తన ట్విట్టర్ ఎక్స్ అకౌంట్ లో ఒక వీడియో పోస్ట్ చేసి వివరించారు.ఆ వీడియోలో రాహుల్ గాంధీ ఒక గెడ్డం ట్రిమ్ చేసుకోవాడనికి ఢిల్లీలోని ఉత్తమ్ నగర్ కు వెళ్లారు. అక్కడ ఒక బార్బర్ షాపులో వెళ్లి మంగలి పని చేస్తున్న అజిత్ అనే వ్యక్తితో కాసేపు ముచ్చటించారు. ఈ వీడియోలో రాహుల్ గాంధీ ఎల్లప్పుడూ ధరించే తెల్లని టీ షర్టు వేసుకొని ఉన్నారు.రాహుల్ గాంధీ బార్బర్ షాపులో గెడ్డం ట్రిమ్ చేసుకునేందుకు కూర్చొని ఒక పింక్ టవల్ మెడకు చుట్టుకున్నారు. ఆ తరువాత దాదాపు 50 ఏళ్ల వయసున్న అజిత్ తో అతని జీవితం, ఆదాయం, ఖర్చుల గురించి ప్రశ్నించారు. అప్పుడు మంగలి పనిచేసే అజిత్ తనకు నెల ఆదాయం కేవలం రూ.14000 నుంచి రూ.15000 వరకు వస్తుందని చెప్పాడు. తాను దివ్యాంగుడు కావడంతో అదనంగా రూ.2500 పించను వస్తుందని తెలిపాడు. కానీ ఆదాయం నుంచి ఖర్చులు మినహాయిస్తే ఏమీ మిగలదని అప్పుడప్పుడూ ఖర్చులే ఎక్కువగా ఉంటాయిని చెప్పాడు. ఖర్చుల విషయానికి వస్తే..తనకు ఇంటి రెంటు, షాపు రెంటు, పిల్లల చదువులు, గుండె జబ్బు ఉన్న భార్య అనారోగ్యం కారణంగా ఆదాయం సరిపోవడం లేదని చెప్పాడు. ఈ ఖర్చులకు తోడు నిత్యావస రాల ధరలు పెరిగిపోతుండడంతో తాను తీవ్ర ఒత్తిడిలో ఉన్నట్లు వెల్లడిం చాడు. తన పిల్లలకు పై చదువుల కోసం తన వద్ద ఏమీ లేదని కన్నీళ్లతో ఆవేదన వ్యక్తం చేశాడు. తాను ఢిల్లీలో ఎన్నో కలలుగని షాపు ప్రారంభించానని చెప్పాడు. తన లాంటి సామాన్యుల గురించి ఎవరూ ఆలోచించరని..కాంగ్రెస్ పాలనలో ధరలు తక్కువగా ఉండడంతో తాను సంతోషంగా జీవించేవాడినని చెప్పాడు.అజిత్ కన్నీళ్లు తుడిచిన తరువాత రాహుల్ గాంధీ.. బార్బర్ షాపులో గెడ్డం ట్రిమ్ చేయించుకున్న తరువాత ధైర్యంగా ఉండాలని.. చెప్పి కారులో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తరువాత ట్విట్టర్ ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేసి.. ఒక సందేశమిచ్చారు.”. ‘ఏమీ మిగలడం లేదు’.. అజిత్ చెప్పిన ఈ నాలుగు పదాలు, అతని కన్నీళ్లు దేశంలోని ప్రతికష్టజీవి ఆవేదనను తెలుపుతున్నాయి. నేటి భారతదేశంలో పేదవారు, మధ్యతరగతి వాళ్లు పడుతున్న కష్టాల గురించి తెలియజేస్తున్నాయి.మంగలి వాళ్లు, చెప్పులు కుట్టేవాళ్లు, కుమ్మరి పని, కార్పెంటర్ పనిచేసే వారి ఆదాయం పెరగడం లేదు. కానీ ధరలు మాత్రం రోజూ పెరుగుతూపోతున్నాయి. ఈ కష్టజీవు లు తమకంటూ ఒక సొంత ఇల్లు, సొంత షాపు కావాలని కనే కలలు.. కలలుగానే మిగిలిపోతున్నాయి. వారి ఆత్మాభిమానం ప్రతిరోజు ఛిద్రమ వుతోంది. వీరి సమస్యలను ఆధునికంగా పరిష్కారాలు అన్వేషించే అవసరం ఉంది. వీరి ఆదాయం పెరిగి కాస్త మిగిలేందుకు కొత్త పథ కాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎక్కడైతే నైపుణ్యానికి గౌరవం దక్కుతుందో ఆ సమాజమే అభివృద్ధి చెందుతుంది.” అని ట్వీట్ చేశారు.రాహుల్ గాంధీ తరుచూ సామాన్యులతో కలుస్తూ ఉంటారు. ఆయన భవన నిర్మాణ కూలీలు, మెకానిక్స్, ట్రక్కు డ్రైవర్లు, చెప్పులు కుట్టేవారు.. ఇలాంటి కష్టపడే వారితో మాట్లాడుతూ వారి కష్టాల గురించి ఆరాతీస్తూ ఉంటారు. ఇంతకుముందు లోక్ సభ ఎన్నికల సమయంలో కూడా రాహుల్ గాంధీ ఒక బార్బర్ షాపులో వెళ్లి వారిని పలకరించారు. వారి కష్టాలు తెలుసుకున్నాక.. షాపులో కొత్త కుర్చీలు, షాంపులు, లాంటి సామాగ్రి కానుకగా పంపించారు. ఆ తరువాత నుంచి ఆ షాపుకు వచ్చే కస్టమర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**